నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 4, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## యాదాద్రీశుని కోవెలలో హిరో విజయ్ దేవరకొండ




- విజయ్ దేవరకొండకు స్వాగతం పలికిన ఆలయ ఈవో గీతారెడ్డి, ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి

# నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

**ఈ నెల 10 తుది గడువు**

- ముగిసిన నియోజకవర్గాల స్థాయి బిజెపి సమావేశాలు
- టిక్కెట్ల ఖరారులో బిసిలకు ప్రాధాన్యత
- ఈ నెల 17 నుండి బిజెపి సేవా పక్షం

వివరాలు 2లో..



ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్‌లో బిజెపి కూడా మద్దతు తెలిపింది. ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు విషయంలో బిజెపి ఎప్పుడూ సుముఖతను వ్యక్తం చేసింది. ఉత్తరాఖండ్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల ఏర్పాటులో కూడా బిజెపి ప్రముఖ పాత్ర వహించింది. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లుకు బిజెపి మద్దతు ఇచ్చింది. చిన్న రాష్ట్రాలకు తాము వ్యతిరేకం కాదని రుజువు చేసింది. 2014, 2018 ఎన్నికల్లో తెలంగాణలో సైతం బిజెపి అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ అనుకున్న స్థానాల్లో గెలుపొందలేకపోయారు. జరగబోయే ఎన్నికల్లో మాత్రం సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డేందుకు బిజెపి గ్రామ స్థాయి నుండి ముందు నుండే సమాయాత్తం అవుతుంది. 2018 తరువాత గ్రామాల్లో కొంత మేరకు పార్టీని పటిష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కింది స్థాయి పార్టీ శ్రేణులు శతవిధాలా ప్రయత్నం చేసి సఫలీకృతమయ్యారు. పార్టీ గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలతో పాటు అనుబంధ సంఘాలైన బిజెవైఎం, మహిళా మోర్చా తదితర కమిటీలు కూడా ఎన్నిక చేసి ఎన్నికల్లో గెలిచేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు.

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాలు



బోనమెత్తిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

16లో...



# సదరం స్లాట్ పరేషాన్

- 10 నిముషాల వ్యవధిలోనే ముగుస్తున్న బుకింగ్
- నెలల తరబడి ఇదే పరిస్థితి
- అర్హులకు దక్కని అవకాశం
- నిరాశగా వెనుదిరుగుతున్న దివ్యాంగులు

వివరాలు 2లో..

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : సదరం స్లాట్ బుకింగ్ కోసం దివ్యాంగులు అవస్థలు పడుతున్నారు. ప్రతినెల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదరం శిబిరాలను మీ సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుందామనుకుంటే గంటలోపే స్లాట్ ముగుస్తుంది. దీంతో అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోలేక నిరాశతో వెనుదిరిగి వెళ్లాల్సి వస్తుంది. కొంమంది దివ్యాంగ శాతం (డిసెబిలిటి) తక్కువగా ఉన్నా, సదరం శిబిరాలలో వైద్యులకు మచ్చిక చేసుకొని మధ్యవర్తుల ద్వారా సదరం సర్టిఫికెట్లు పొందుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇందుకు గాను సదరం స్లాట్ బుకింగ్ తేది సమాచారం వీరికి ముందుగానే చేరుతుండటంతో ఈ పరిస్థితి నెలకొంటున్నట్లు ప్రచారం ఉంది.

# తుంగతుర్తి హస్తం దక్కేదెవరికో..?

- టికెట్ రేసులో 23 మంది నాయకులు
- దరఖాస్తులు చేసుకున్న పలువురు కీలక నేతలు
- ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు
- ఒక్కో సెగ్మెంట్‌కు భారీగా దరఖాస్తులు

నల్గొండ, ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఫుల్ జోష్‌లో ఉంది. ఒక్కో సెగ్మెంట్‌కు పదుల సంఖ్యలో ఆశావాహులు దరఖాస్తు చేసుకోవడంతో కేడర్‌లో ఉత్సాహం రెట్టిపు అయింది. అభ్యర్థి ఎంపికలో పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుండడంతో గెలుపుపై నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించగా కాంగ్రెస్ శ్రేణులతో పాటుగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఎన్నో ఏళ్లుగా మాదిగ సోదరులకు పట్టి పీడిస్తున్న ప్రధాన డిమాండ్ అయినా మాదిగల ఏబిసిడి, అంబేద్కర్ అభయ హస్తం పేరుతో కాంట్రాక్టులో ఎస్సీ, ఎస్టీలకు 18 శాతం, 12 శాతంను ప్రైవేట్ కంపెనీలో సైతం అవకాశం ఇల్లు కట్టుకునేందుకు రూ.6 లక్షలు, అసైన్డ్ పోడు భూములకు పట్టాలు తదితర జనాకర్షణ పథకాలు ప్రకటించడంతో కాంగ్రెస్ నేతల్లో రెట్టింపు ఉత్సాహం వచ్చింది.

2లో...



# నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర బిజెపి వ్యవహారాల ఇంచార్జి తరుణ్‌చుగ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల ముఖ్య నాయకులతో మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహించి ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న రాజకీయ పరిణామాలు, బిజెపి పట్ల ప్రజల ఆదరణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల నుండి స్పందన ఎలా ఉంది, అర్హులకు అందాయా, ఎన్నికల్లో పార్టీ నుండి ఎవరిని నిలబెడితే గెలుపొందే అవకాశాలు ఉన్నాయి తదితర విషయాలను కూల కషంగా తరుణ్‌చుగ్ చర్చించారు. నివేదికలను రాష్ట్ర పార్టీకి కూడా పంపారు. ఈ నేపథ్యంలో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహుల నుండి రాష్ట్ర పార్టీ నాయకత్వం ధరఖాస్తులు ఆహ్వానిస్తుంది. నేటి నుండి ఈ నెల 10 వరకు ఆశావహులు హైద్రాబాద్ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ధరఖాస్తులు అందజేయాలని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. దీంతో ఆశావహులు ధరఖాస్తులు చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. మొదటి నుండి పార్టీని నమ్ముకుని ఉన్న వారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంతో మంది నాయకులు ఉన్నారు. పార్టీ ఫిరాయించకుండా సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నారు. ప్రస్తుత ం రాష్ట్రంలో బిజెపి దూకుడు పెంచడం, కేంద్రంలో పార్టీ అధికారంలో ఉండడం, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణలో సైతం అమలు చేయడంతో పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయనే ఉద్దేశ్యంతో టిక్కెట్లను ఆశించే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. రాష్ట్రంలో 60 శాతం వరకు బిసిలు ఉన్నారు. ఇప్పటికే అధికార బిఆర్ఎస్ టిక్కెట్ల ఖరారులో బిసిలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదని వారు చేస్తున్న ఆందోళనలు మిన్నంటాయి. ఈ నెల 10న సూర్యాపేటలో రాష్ట్ర స్థాయి బిసి గర్జన నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్ని పార్టీల్లోని బిసిలను ఐక్యం చేసి గర్జనకు తరలించి బిసి జనాభా ప్రకారం సీట్లు సాధించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముదిరాజ్‌లు ఆదివారం సీట్ల ఖరారు విషయమై ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు బిసిల ఆందోళనలు వ్యాపిస్తున్నాయి. మారుతున్న రాజకీయ పరిస్థితులను గమనిస్తున్న బిజెపి అధిష్టానం సీట్ల కేటాయింపులో బిసిలకు ప్రాధాన్యత కల్పించే విషయ ంలో ఎంతో సీరియస్‌గా ఆలోచిస్తుందని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. మహిళలు, యువతకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ క్రమంలోనే ధరఖాస్తులను స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించిన మీదటనే గట్టి పోటీనిచ్చే గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఖరారు చేయనున్నారు. ఉమ్మడి నల్లగొ ంద జిల్లాలో 12 నియోజకవర్గాల్లో పలువురు ఆశావహులు ధరఖాస్తులు చేసుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. మొదటి నుండి పార్టీలో పనిచేస్తూ అధిష్టానం వద్ద మంచి మార్కులు సాధించిన వారంతా టిక్కెట్ల కోసం పోటీ పడనున్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేసి వాటి విజయవంతంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయా నియోజకవర్గాల్లోని బిజెపి నాయకులు టికె ట్లు పొందేందుకు కృషి చేయనున్నారు. పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాల్లో బిజెపి అంతగా శ్రమించాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో గట్టి పోటీనిచ్చే గెలుపు గుర్రాలకు టిక్కెట్లను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను అవినీతి అక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరచి ఎన్నికల్లో లబ్ది పొందే దిశగా పార్టీ కార్యాచరణ రూపొందించింది. నియోజకవర్గ సమావేశాల్లో కూడా తరుణ్‌చుగ్ ఈ విషయమై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇదిలా ఉండగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు బిజెపి సేవా పక్షం నిర్వహించనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా పక్షంలో భాగంగా కే ంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఇతర అభివృద్ది అంశాలకు సంబంధించి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 17 నుండి 24 వరకు ఆయుష్మాన్‌భవ్‌లో భాగంగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలను కూడా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. సెప్టెంబర్ 25న దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా చేపట్టనున్నారు. 26 నుండి అక్టోబర్ 1 వరకు బూత్ సశక్తికరణలో భాగంగా పోలింగ్ బూత్‌ల స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 1 వరకు బస్తీ సంపర్క్‌లో భాగంగా పట్టణాలు, నగరాల్లో ప్రజలను పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించనున్నారు. ఏది ఏమైనప్పటికీ జరగబోయే ఎన్నికల్లో బిజెపి పక్కా ప్రణాళికతో అధికారాన్ని చేజిక్కించుకునే దిశగా ముందుకు సాగుతుంది.

# సదరం స్లాట్.. పరేషాన్..

మొదటి పేజీ తరువాయి

దీంతో అర్హులైన తమకు నెల తరబడి స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం దక్కడం లేదని పలువురు దివ్యాంగులు వాపోతున్నారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా 50వేల మంది దివ్యాంగులకు ప్రతినెల రూ.15కోట్ల 8లక్షలు ఆసరా పింఛన్లు ప్రభుత్వం అందిస్తోంది. అయినప్పటికీ వందల సంఖ్యలో దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల కోసం వేచిచూస్తున్నారు.

**పది నిముషాల వ్యవధిలోనే..**

దివ్యాంగులకు వివిధ ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేందుకు ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సదరం శిబిరాలను నిర్వహిస్తోంది. ఇందుకు శిబిరాలు నిర్వహించే తేదీలను ముందుగానే ప్రకటిస్తోంది. శిబిరాలకు హాజరయ్యే దివ్యాంగులు మీ సేవా కేంద్రాలలో సంబంధిత సర్టిఫికెట్లు, పత్రాలను అప్‌లోడ్ చేస్తూ ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆరు రకాల దివ్యాంగ పరీక్షల కోసం ఒక్కో రకానికి ప్రతినెల 30 మందికి రెన్యువల్ కోసం కొత్తవారికి, మొత్తంగా నెలకు 360 మందికి సదరం సర్టిఫికెట్లు అందించేలా తేదీలు ప్రకటిస్తుంది. అయితే సదరం శిబిరాలకు స్లాట్ బుకింగ్ తేది ప్రకటించిన మరుసటిరోజు గంటల వ్యవధిలోనే స్లాట్ ముగుస్తుండటంతో చాలా మంది అర్హులైన దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోలేకపోతున్నారు. మధ్యవర్తులు కొందరు ముందే స్లాట్ బుకింగ్ తేదీలు తెలుసుకొని దరఖాస్తులు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దివ్యాంగశాతం తక్కువగా ఉన్న వారిపేరిట స్లాట్ బుకింగ్ చేసి సదరం ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఫలితంగా నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుందామని మీ సేవ కేంద్రాలకు వెళ్లే అర్హులైన దివ్యాంగులకు స్లాట్ బుకింగ్ కాకపోవడంతో వెనుదిరుగుతున్నారు. నెల తరబడి ఇదే పరిస్థితి ఎదురవుతుందని పలువురు దివ్యాంగులు వాపోతున్నారు.

**ముందుగా గుర్తిస్తే..**

జిల్లాలో భవిత కేంద్రాలలో దివ్యాంగులకు వివిధ రకాల సేవలు అందిస్తుంటారు. ముందుగా ఆయా కేంద్రాల పరిధిలో సర్వే చేపట్టి దివ్యాంగులను గుర్తించి వారికి భవిత కేంద్రాలలో స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ వంటి 21 రకాల సేవలు అందించడంతోపాటు విద్యను కూడా బోధిస్తున్నారు. కొందరు ఇలాంటి వారికి సైతం సదరం సర్టిఫికెట్లు దక్కడం లేదన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భవిత కేంద్రాలపరిధిలో దివ్యాంగులను గుర్తించి వారితో స్లాట్ బుక్ చేయడం, టోకెన్ ఇవ్వడం చేస్తే అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్లు అందే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు దివ్యాంగులు కోరుతున్నారు.

# తుంగతుర్తి హస్తం దక్కేదెవరికో..?

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీన పడుతుందని ప్రచారం నడుస్తున్న సమయంలో కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థి దరఖాస్తుల ఆహ్వానానికి పిలుపునివ్వగా ఒక్కో నియోజకవర్గంలో రెండు నుంచి 23 వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా దరఖాస్తులు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఇలా ఉంటే తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో అత్యధికంగా 23 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవడం గమనార్హం. అతి తక్కువగా దరఖాస్తులు చేసుకున్న నియోజకవర్గ నాగార్జున సాగర్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో బలహీనంగా ఉన్న కాంగ్రెస్ ఒక్కసారిగా ఊహించని విధంగా పుంజుకోవడం చూస్తుంటే అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు చివరికి మంత్రులు సైతం ఆందోళనలో ఉన్నారని తెలుస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మరోసారి సత్తా చాటడానికి కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాలుగా ఆలోచించి అభ్యర్థులను ఫైనల్ చేయడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందని తెలుస్తుంది. అందులో భాగంగానే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారి బలబలాలతో పాటు ఆర్థిక పరమైన స్థితిగతులను కూడా పరిశీలిస్తుంది. ఇందులో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి దరఖాస్తులు చేసుకున్న వారు అద్దంకి దయాకర్, పిడమర్తి రవి, ఎన్.ప్రీతం, అన్నెపర్తి జ్ఞానసుందర్, వడ్డేపల్లి రవి, బి.భాస్కర్, పి.యుగేందర్, వల్లమల్ల జయకర్, పి.రవికుమార్, మమతా నాగిరెడ్డి, ఇటికాల చిరంజీవి, సూరారపు కృష్ణవేణి, నంది శ్రీహరి, గుడిపాటి నర్సయ్య, గుండాల మురళీధర్, కందుకూరి అంబేద్కర్, పెరిగి కరుణ సాగర్, అనుములపూరి రవిబాబు, పి.నరసయ్య, బి.మహేశ్వర్ రేణుక నాగమల్లు, చింతమల్ల రమేష్‌తో పాటు సపాటి విజయ్‌కిషోర్‌లు టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. తుంగతుర్తి అసెంబ్లీ స్థానం టికెట్ ఎవరికి దక్కుతుందో అని జిల్లా వ్యాప్తంగా జోరుగా చర్చ కొనసాగుతున్నాయి.



# సదరం స్లాట్లు - నమోదుకు దివ్యాంగుల పాట్లు

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

దివ్యాంగులను గుర్తించేందుకు నిర్వహించే సదరం శిబిరాలకు స్లాట్లు దొరక్క దివ్యాంగులకు ప్రతి నెలా ఇబ్బందులు తప్పడం లేదు. ఆసరా ఫించన్‌కు సదరం ధృవీకరణ పత్రం తప్పనిసరిగా కావాల్సి ఉండడంతో సదరం శిబిరాల కోసం ఎదురుచూస్తున్నారు. దివ్యాంగుల సంఖ్య అధికంగా ఉండడంతో తమ స్లాట్ ఎప్పుడు ఖరారవుతుందో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో సదరం క్యాంపులను ప్రతి నెలా ఏర్పాటు చేయగా కొంత కాలంగా రెండు, మూడు నెలలకొకసారి నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో స్లాట్ బుకింగ్ కోసం వేచి చూస్తున్న దివ్యాంగులకు స్లాట్ బుకింగ్‌లపై అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. దీంతో స్లాట్ నమోదు చేసుకునేందుకు నెల కొద్ది నిరీక్షిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల ముందే స్లాట్ బుకి ంగ్ ప్రకటన విడుదల చేయడం దీనికి తోడు స్లాట్ వెబ్‌సైట్‌లో నిమిషాల వ్యవధిలో ముగుస్తుండడంతో నమోదు చేసుకోవడం సాధ్యం కావడం లేదు. కొన్ని మీ సేవా కేంద్రాలకు మాత్రమే స్లాట్ నమోదుకు అవకాశం ఇవ్వడంతో దూర ప్రాంతాల నుండి అనేక మంది ధరఖాస్తు చేసుకునేందుకు వస్తున్నారు. స్లాట్ ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే ముగుస్తుండడంతో చాలా మంది నిరాశతో వెనుదిరుగుతున్నారు.

మీ సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు దివ్యాంగులు సదరం నమోదు కోసం మీ సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఒక్కో కేంద్రంలో ఒకటి, రెండు స్లాట్లు మాత్రమే నమోదవుతున్నాయి. వాటి కోసం దివ్యాంగులు ఉదయం నుండే మీ సేవా కేంద్రాలకు వెళ్తున్నారు. కానీ కొంత మందికే స్లాట్ నమోదవుతుండడంతో మిగతా వారు నిరాశ చెందుతున్నారు. దీంతో మీ సేవా కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. స్లాట్ల నమోదు స ంఖ్యను పెంచాలని దివ్యా ంగులు కోరుతున్నారు. అంతే కాక దివ్యాంగులను గుర్తించే క్రమంలో ఎక్కువ శాతం వైకల్యం ఉన్న వారికి శాశ్వత ప్రాతిపదికన మరికొందరికి కాల పరిమితితో సదరం ధృవీకరణ పత్రాలు ఇస్తుంటారు. అయితే గడువు ముగిసిన తరువాత తిరిగి పరీక్షలు చేయించుకుని సదరం ధృవపత్రం పొ ందాల్సి ఉంటుంది. ఇలాంటి వారికి ఫించన్ మధ్యలో ఆగిపోయి స్లాట్ల నమోదు కాక వేదనకు గురవుతున్నారు. ఇలాంటి వారిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదరం ధృవపత్రం ఇచ్చేలా చూడాలని దివ్యాంగులు కోరుతున్నారు.

మండల కేంద్రంలో ప్రత్యేక శిబిరంను ఏర్పాటు చేయాలి: మేడి హరికృష్ణ, యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి/సిటిఎల్ 08

అన్ని మీ సేవా కేంద్రాలతో పాటు మండల కేంద్రంలో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. నెలలో ఐదు రోజుల పాటు స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించాలి. సదరం స్లాట్ నమోదు సంఖ్యను కూడా పెంచాలి. గ్రామాల్లోని దివ్యాంగులకు సదరం స్లాట్ బుకింగ్‌లపై అవగాహన కల్పించాలి. ఉన్నతాధికారులు స్పందించి దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ధృవపత్రాలు అందేలా చూడాలని కోరారు.

## జాతీయ రహదారిపై కొండ చిలువ కలకలం

### అప్పటికే మృతి చెందినట్లు గుర్తించిన స్థానికులు

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ సమీపంలో ఆదివారం కొండ చిలువ కలకలం రేపింది. గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో హైద్రాబాద్ - విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై సుమారు 15 అడుగుల పొడవున్న కొ ండ చిలువ కనిపించింది. అటు వైపు వెళ్తున్న పలువురు గ్రామస్తులు, రైతులు ఒక్కసారిగా కొ ండ చిలువను చూసి భయాందోళనకు గురై దూరంగా వెళ్లి చూస్తుండిపోయారు. కానీ ఎంత సేపు అయినా కొండచిలువ కదలకపోవడంతో దగ్గరకు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో గ్రామ ప్రజలు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. జాతీయ రహదారిపై సంచరిస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతోనే మృతి చెంది ఉండవచ్చని పలువురు గ్రామస్తులు తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో కొండచిలువ సంచారం ఉ ండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అటు వైపు వెళ్లే రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

# నిజమైన పేదలకు అందని ద్రాక్ష గృహలక్ష్మి పథకం

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీపథకం నిజమైన పేదలకు అందని ద్రాక్షగా మారిందని సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కుక్కడం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలను, ఇళ్ల స్థలాలు కలిగి ఉన్నటువంటి నిరుపేదలను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కడం గ్రామంలో గృహలక్ష్మీ పథకం కింద తహశీల్దార్ కార్యాలయంలో 200మంది దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. కానీ, దరఖాస్తులు పెట్టుకున్న వారిలో నిజమైన పేదవారిని గుర్తించకుండా కేవలం టిఆర్ఎస్ నాయకులకి కార్యకర్తలకు మాత్రమే గృహలక్ష్మీపథకంకి అర్హులుగా గుర్తించడం అన్యాయమన్నారు. దరఖాస్తులు పెట్టుకున్నటువంటి నిరుపేదలకు ఇల్లు ఉందా లేదా అని పరిశీలించనటువంటి పరిస్థితి లేదని మేము దరఖాస్తు పెట్టుకున్నాము మా ఇల్లు చూడండి అని అడిగితే మీ దరఖాస్తు మాకు రాలేదని పంచాయితీ కార్యదర్శి అంటున్నారన్నారు. ఎంఆర్ఓ కార్యాలయంలో అడగగా వారు దరఖాస్తులు ఎంపిడిఓ ఆఫీసుకు పంపించామని రెవిన్యూ అధికారులు అంటున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో మాత్రం మీ దరఖాస్తులే రాలేదని అంటున్నారు. కానీ గ్రామస్థాయిలోకి వచ్చేటప్పటికి బిఆర్ఎస్ కార్యకర్తల దరఖాస్తులు మాత్రం పంచాయితీ కార్యదర్శి దగ్గర



ఉన్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి కేవలం పాలకవర్గాలకు పనిచేసే కార్యకర్తల పొట్ట నింపుతున్నటువంటి పరిస్థితి ఇప్పటికైనా గ్రామాలలో నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్‌రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు మునగాల నారాయణరెడ్డి, పందగ నాగయ్య, బొంగర్ల వెంకటయ్య, ఊరిబండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారని సర్పంచు బొర్ర సంతోష రమేష్ అన్నారు. రాయరావుపేట గ్రామానికి చెందిన గడ్డం కృష్ణ, రొంపి పరుశు రాములు ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సూచన మేరకు సర్పంచు బొర్ర సంతోష రమేష్ సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ రానున్న ఎన్నికల్లో మూడో సారి భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి భారీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రొంపి బాలచందర్, బండ అశోక్, యర్కల సుదర్శన్, రంగోళ్ల సత్యనారాయణ, కోట్ల పెంటేష్ తదితరులున్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

### ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ

వేములపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల ఆచారాల్లో ప్రధానమని తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువనేత ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, నల్లమోతు సిద్ధార్థ అన్నారు. ఆదివారం వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుంచి గ్రామ దేవతలు ప్రజలను, పశుపక్షాదులు, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించినట్లు తెలిపారు. గ్రామాలను సుభిక్షంగా ఉండేటట్లు గ్రామదేవతలు కాపాడుతారనే నమ్మకంతో గ్రామ పొలిమేరలో గ్రామదేవతలను ప్రతిష్టించి



అనాదిగా పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆవిశ్వాసంతోనే నేడు సమాజం సుఖసంతోషాలతో ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపిటిసి గడ్డం రాములమ్మ, వెంకన్నయాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం కృష్ణ, వార్డు సభ్యుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో జెడ్పీటిసి ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



బీబీనగర్ పట్టణంలో బోనాల పండుగ సందర్భంగా స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ కాలనీలోని పోచమ్మ దేవాలయంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం ఛైర్మన్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాల్వకి నీటిని విడుదల చేయాలి

వేములపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసే ఆయకట్టు పరిధిలో రైతులు సాగుచేసిన వరిపంటలను కాపాడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



ఈ ఏడాది సాగర్ ఆయకట్టు ప్రాంతంలో ప్రతి సంవత్సరం మాదిరిగా నీటి విడుదలవుతుందనే ఆలోచనతో, బోర్లు బావులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉన్న రైతాంగం వరినాట్లు వేసుకోవడం జరిగిందన్నారు. దురదృష్టవశాత్తూ కృష్ణానది పరివాహక ప్రాంతంలో వర్షాలు లేక నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టులలో నీరులేని పరిస్థితి ఉందని ప్రస్తుతం సాగర్ ఆయకట్టు ప్రాంతంలో వేసిన వరిపంటలు, పొట్ట దశలో ఉన్నాయన్నారు. సాగర్ జలాశయంలో ఉన్న నీరు పంటలను కాపాడేందుకు సరిపోయే పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి, నీటి విడుదల చేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పాల్వాయి రామ్‌రెడ్డి చలబట్ల ప్రణీత్‌రెడ్డి పుట్ట రేనయ్య, వడ్డగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘ భవనానికి నిధులు

### మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడం గ్రామంలో అసంపూర్తిగా మిగిలియున్న గౌడ సంఘం భవనాన్ని పూర్తి చేయాలని గౌడ సంఘం ప్రతినిధులు సర్పంచు మంచాల రవికుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన సిడిఎఫ్ నిధుల నుంచి నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపాక జంగయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల రామారావుగౌడ్, మాజీ సర్పంచు గన్నెబోయిన సత్యనారాయణగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ల వెంకటేశం, కో-ఆప్షన్ సభ్యులు ఆల్వాల దుర్గయ్య, మాజీ జిల్లా విజిలెన్స్ సభ్యులు మంచాల నరహరి, పంజాల భుజంగరావు, మునుకుంట్ల సత్యనారాయణ, మక్తాల శ్రీశైలం, పంజాల శంకర్, గన్నెబోయిన బాలరాజు, పంజాల నవీన్, పంజాల ముత్యాలు, మునుకుంట్ల రమేష్, దుబ్బాక సుధాకర్‌గౌడ్ తదితరులున్నారు.

## ట్రినిటీ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

జగ్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్న ఉన్నత విద్యతోనే సాధ్యమౌతుందని, ఉన్నత విద్యావంతులను తయారు చేయడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు అన్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రినిటీ విద్యా సంస్థల్లో ఆదివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన సుమారు 200 మంది సీనియర్ ఉపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బందికి విద్యా విశిష్ట సేవా రత్న, విద్యా సేవ, క్రీడా సేవ, పాలన సేవ, వైజ్ఞానిక సేవ రత్న అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, ట్రస్మా జిల్లా ప్రచార కార్యదర్శి గిరిధర , సమన్వయ కర్తలు మన్నె శివరాని, శ్రీవాణి, మంజుల, స్వప్న, కొండమ్మ, సునిత, జ్యోతి, లవకుమారి, స్వరూప, అంజలి బోధనేత సిబ్బంది తదితరులున్నారు.





# ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

సెప్టెంబర్ 17 స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే గద్దర్ అన్న యాదిలో సంస్మరణకు యువత కదం తొక్కాలని ఓయూ జేఏసి నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఆరు మండలాల తెల ంగాణ ఉద్యమ కారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం తొలిదశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించిన రాజకీయ పక్షాలకే భవిష్యత్‌లో తమ మద్దతు ఉంటుందన్నారు. ప్రజా సంఘాలు, ఉద్యమకారులను గుర్తించే రాజకీయ పక్షాలు ఈ నెల 17న జరగబోయే గద్దర్ యాదిలో సభలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ఆరు మండలాలకు సన్నాహక కమిటీలను నియామకం చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓయు అధ్యక్షుడు ఎస్ఎం శ్రీకాంత్ యాదవ్, మాత ంగి మురళి, వినోద్, రవినాయక్, మేకల వీరబాబు, నవీన్, బండి గోపి, చింతల సాయిగోపి, కూరపాటి క్రాంతికుమార్, కె. సాయి తదితరులు పాల్గొన్నారు.

# రేకులు కూలి తృటిలో తప్పిన ప్రమాదం

అనంతగిరి, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)


అకాల వర్ష ం.. ఈదురుగాలుల భీభత్స ంతో ఇంటి రేకులు కూలి తృటిలో తప్పిన ప్రమాదవు ఘటన మండల పరిధిలోని కొత్త గోల్‌తండా గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి అకాల వర్షం, ఈదురుగాలులు రావడంతో పెద్ద శబ్దంతో ఇటుక రాయి రేకులపై పడ్డాయి. ఇంట్లో పడుకున్న ఇద్దరు మహిళలు ఒక బాబు అకస్మాత్తుగా లేచి భయభ్రాంతులకు గురయ్యారు. పడుకున్న ఒక్క అడుగు ముందు పడడంతో ప్రమాదం తప్పిందని అదే అడుగు కింద పడి ఉంటే ముగ్గురం మృతి చెందే వారమని బాధితురాలు శారద తెలిపారు. ఆ భయంతోనే రాత్రంతా మేల్కొని ఉన్నామని తెలిపారు. సరైన నివాసం లేక



రేకుల ఇ ంట్లో అవస్థలు పడుతూ కాలం వెల్లదీస్తున్నట్లు ఆమె తెలిపారు. గృహలక్ష్మికి ధరఖాస్తులు చేసుకున్నానని, గృహలక్ష్మి రావాలని ఆమె అధికారులను కోరారు. కొన్ని సంవత్సరాల క్రితం కొడుకు మృతి చెందగా ఇటీవల కాలంలోనే భర్త కూడా మరణించడంతోఓ ఆమెకు పెన్షన్ రావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గృహలక్ష్మి పెన్షన్ ఇప్పించాలని ఆమె కోరారు.

# మండలంలో ఘనంగా బోనాలు

నడిగూడెం, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)



మండల ంలోని బృందావనపురం, రామాపురం, వల్లాపురం, ఎక్లాస్ ఖాన్‌పేట తదితర గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వ హించారు. మహిళలు బోనాలను ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించి ముత్యాలమ్మ గుడికి చేరుకుని బోనాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు మంచిగా ప ండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. బోనాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఇళ్ల ముందు అలికి ముగ్గులు వేసి వాకిళ్లను ఆకర్షణీయంగా అలంకరించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు.

# ఓటర్ నమోదు కేంద్రాల పరిశీలన

నడిగూడెం, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

మండల ంలోని బృందావనపురం, వేణుగోపాలపురం, నడిగూడెం గ్రామాల్లో ఓటర్ల నమోదు కేంద్రాలను ఆదివారం కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ పరిశీలించారు. నూతన ఓటర్ల నమోదు. మార్పులు, చేర్పులు తదితర వివరాలను బిఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ ఎంట్రీ లేకుండా చూసుకోవాలన్నారు. 18 స ంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పి ంచాలన్నారు. ఓటర్ల జాబితాలను పరిశీలించారు. బిఎల్‌వోలకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.



# వైభవంగా పోతురాజు పున:ప్రతిష్ట

కోదాడ రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో ఆదివారం పోతురాజు పున:ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వడ్డెర, గిరిజన, సంచార జాతుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఒర్సు వేలంగిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మాల సోదరులు ఏర్పాటు చేసిన పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధి కోసం, సామాజిక సేవ, ఇలాంటి దైవ కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. అంతే కాకుండా తనకు కోదాడ నుండి బిజెపి పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ ప్రకటిస్తే నల్లబండగూడెం గ్రామంలో పోతురాజు గుడిని అద్భుతంగా నిర్మించి తన భక్తిని చాటుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం వేలంగిరాజు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనగాల నారాయణ, గాదరి పుల్లారావు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో కల్మెట్‌తండా వాసికి సేవారత్న జాతీయ అవార్డు

పాలకవీడు, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

సామాజిక సేవా రంగంలో వివిధ రకాల సేవలందించినందుకు గాను కల్మెట్‌తండా వాసి కేలావత్ మధునాయక్‌కు సేవారత్న జాతీయ అవార్డును పుడమి సాహితీ నల్లగొ ండ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అ ందజేశారు. ముఖ్య అతిథులుగా భక్త రామదాసు పదవతరం వారసులు గిడుగు వెంకట నాగేశ్వరరావు, గిడుగు వెంకటరాంచార్యులు పాల్గొని ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మధునాయక్ మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. సేవా కార్యక్రమాలకు సహకరించిన సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోదాడ వార్త



# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

కోదాడ రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)



పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఆదివారం జరిగిన ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాలు పండుగ మన సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నాలని, ఆషాడం, శ్రావణ మాసాల్లో అంగరంగ వైభవంగా జరుపుకునే బోనాల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. గ్రామ దేవతలు ఎల్లప్పుడూ గ్రామాన్ని, గ్రామస్తులను చల్లగా చూస్తూ అంటు వ్యాధుల నుండి రక్షిస్తూ పంటలను పచ్చగా ఉండేలా చేస్తూ గ్రామాన్ని భూతప్రేతాల నుండి రక్షిస్తూ మనకు అండగా ఉండాలని ఆకాంక్షించారు.

# సీపీఎం నాయకుని మృతి పట్ల సంతాపం

మునగాల, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన మునగాలకు చెందిన సీపీఎం సీనియర్ నాయకులు అలుగూరి బుచ్చయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, గడ్డం వినోద్ తదితర నాయకులు సంతాపం తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బుచ్చయ్య నిర్వహించిన పాత్ర ఎనలేనిదని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎంతగానో పోరాటం చేశారన్నారు. నేడు ఉదయం మండల కేంద్రంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# ప్రజా సంక్షేమాలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. గ్రామంలో ఇండ్లు లేని వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బిసి కుటుంబాలన్నింటికి రూ.లక్ష రుణం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుంటోజు శ్రీనివాసచారి, మండల కమిటీ సభ్యులు కె.భిక్షం, బద్దం మల్లారెడ్డి, బస్వారెడ్డి, మల్లారెడ్డి ,డ యాదిరెడ్డి, సత్తిరెడ్డి, అంజయ్య, రాములు తదితరులున్నారు.

## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:



మీకోసం మేమున్నాం టీం చర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 94 వారం కార్యక్రమంలో భాగంగా చిట్టిబోతుల లక్ష్మీ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు వేణు, పద్మావతిల రూ.4వేల వితరణతో ఆదివారం మధ్యాహ్నం చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. గత 94 వారాలుగా జరుగుతున్న ఈ వారాంతపు అన్నదానంకు సహకరిస్తున్న అన్నదాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిటాల రమణ, నీలి సింహాచలం, దొడ్డి రమణారావు, సొల్లంగి నాగేశ్వరరావు, గొమ్ముగూడెం చారి, తన్నీరు శ్రీను, రంగు లక్ష్మీనారాయణ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ గృహలక్ష్మి

### బిఆర్ఎస్ జిల్లా ప్రతినిధి కోలేటి భవాని శంకర్

ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 03



అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తిస్తుందని నియోజకవర్గంలోని ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిఆర్ఎస్ జిల్లా ప్రతినిధి కోలేటి భవాని శంకర్ అన్నారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో గల బిఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులతో పాటు అర్హులైన బిసి, ఎ స్సి, మైనార్టీ, ఓసి కులాల వారికి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట్ర విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు ఏజెన్సీలోని అన్ని కులాల వారికి గృహలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు చేయించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. అందుకు స్పందిచ సిఎం అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. అలాంటి వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. గిరిజనేతరుల తరుపు వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు కృషి చేసిన విప్ రేగా కాంతారావుకు గిరిజనేతర ప్రజల తరుపున జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరికలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు సమోంలో బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు షేక్ అనీఫ్, కాశీం, జహీర్, అప్రోజ్, ఎస్కే మీరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అఖిల భారత యాదవ్ మహాసభ తరపున అభిషేక్‌కు ఘన సన్మానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐర్ రెస్మెంట్‌లో యాదవులకు రిజర్వేషన్ కల్పించాలని సంకల్పంతో ఉత్తరప్రదేశ్ నుంచి భారతదేశం సైకిల్ యాత్ర చేస్తున్నటువంటి ఉత్తర ప్రదేశ్ వాసి అభిషేక్ యాదవ్‌ను ఆదివారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు దేగల రాజు యాదవ్, జిలాన యూత్ అధ్యక్షులు గొడపర్తి రాంబాబు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కందుల రాము, ప్రచార కార్యదర్శి నరేష్, అఖిల భారత యాదవ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి దేగల ధర్మయ్య యాదవ్, యూత్ నాయకులు హరీష్ యాదవ్, గంగరాజు యాదవ్, మోహన్ యాదవ్, నవీన్ యాదవ్, మర్లపాటి రాజు యాదవ్, కోటేశ్వరావు యాదవ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్ర చేస్తున్నటువంటి అభిషేక్ యాదవ్‌కి నగదు రూపంలో సుమారు రూ.3వేలు సహాయం చేశారు.

## శ్రీశ్రీశ్రీ గుండాల సాయమ్మ తల్లికి శ్రావణమాస బోనాల జాతర

### - పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో జాతర

చుంచుపల్లి, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:

మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ గౌతంఖని ఓపెన్‌కాస్ట్ వద్ద రెండు వజ్రాల కొండ నడుమ 26 సంవత్సరాలుగా కొలువుదీరి భక్తులతో ఆరాధింపబడుతున్న శ్రీశ్రీశ్రీ గుండాల సాయమ్మ తల్లికి శ్రావణమాస బోనాల జాతరను పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా తల్లికి బోనాలు సమర్పించేందుకు రుద్రంపూర్ సీతారామ దేవాలయం నుంచి గుండాల సాయమ్మ ఆలయం వరకు ఆదివారం డప్పు వాయిద్యాలు నృత్యాలతో అమ్మవారికి పూనకాలతో ఘనంగా పండుగ వాతావరణంలో బోనాలు సమర్పించారు. రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ఏరియాలకు గుండాల సాయమ్మ శ్యామలాదేవి పిలవబడే అమ్మవారు కొలిచిన వారికి కొంగుబంగారమే నిలుస్తుందని అన్నారు. అమ్మవారి చరిత్ర గౌతమ్‌ఖని ఓపెన్ కాస్ట్ ప్రారంభం కావడంతో 9 ఇంక్లైన్ ఏరియాలో ఉన్న ప్రజలను అక్కడి నుంచి ఖాళీ చేయించి ఆ ప్రదేశంలో మట్టి పోయడంతో అందులో గుండాల సాయమ్మ ఆలయం పూడిపోయింది. ఆ సమయంలో ఓబీ కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల వదనద నేను లారీ క్లీనర్‌గా పనిచేసేవాడినని విశ్రాంతి సమయంలో ఆలయం సమీపాన పడుకోవడంతో అమ్మవారు నన్ను పూనడంతో ఇక్కడ ఆలయం నిర్మించాలని వాక్కు చెప్పడంతో సింగరేణి అధికారులు, కాంట్రాక్టర్లు పట్టించుకోలేదు. అయితే ప్రతీ రోజు ఏదో ఒక ప్రమాదం జరిగేదని, దీంతో అధికారులు ఆలయాన్ని నిర్మించేందుకు పూనుకున్నారని అన్నారు. సింగరేణి అధికారులు సీతారామ దేవాలయ కమిటీ వారు కలిసి ఆలయాన్ని నిర్మించారు. ఆలయాన్ని దాదాపు 26 సంవత్సరాలు గడుస్తోందని అమ్మవారిని ప్రతిష్టించిన నాటి నుంచి అమ్మవారికి పూజలు చేసూనత సేవ చేసుకుంటున్నారని, ప్రతీ ఏడాది శ్రావణమాసంలో మూడవ ఆదివారం బోనాల జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఆలయ పూజారి వెంట బోనాలతో శివసత్తులు, బోనాలు చెల్లించేందుకు వచ్చిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## చింతకాని కాంగ్రెస్ మహిళాధ్యక్షురాలిగా ప్రగతి

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03



కాంగ్రెస్ పార్టీ మండల మహిళాధ్యక్షురాలిగా జగన్నాధపురం గ్రామానికి చెందిన తోటకూర ప్రగతి నియమితులయ్యారు. సిఎల్‌పి నేత, మధిర ఎంఎల్ఏ మల్లుభట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నియామక పత్రాన్ని జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు అంబటి వెంకటేశ్వరరావు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా తోటకూర ప్రగతి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా పోరాటం చేస్తూ కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. తనను మండలాధ్యక్షురాలిగా నియమించినందుకు మల్లు భట్టి విక్రమార్కకు, అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందినికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కొత్తపల్లి పుష్ప, మండెపూడి కిషన్‌రావు, గంటెల కిరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభత భేరి

### -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం నందుల చిలక గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున ప్రభత భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం పార్టీ దేశవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా ప్రభత భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్‌లు తెలిపారు. అటవీ హక్కుల సంరక్షణ సవరణ చట్టం 2023ను రద్దు చేయాలని, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని, ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాధాన్ని వ్యతిరేఖించాలని, ఉపాధి హామీ పథకంలో పని దినలను 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రూ.600 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోయం కృష్ణమూర్తి, సోయం రాములు, కారం సీతమ్మ, వెంకటమ్మ, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకంలో వికలాంగులకు ఇండ్లు కేటాయించాలి

జఫర్‌గడ్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :

జఫర్‌గడ్‌లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వికలాంగులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకట్టించి ఇవ్వాలని, గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఇల్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపరినత సోమయ్య, గుడిసెల కమిటీ శాఖ కార్యదర్శి తాటికాయల రేణుక అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సాగరం క్రాస్ వద్ద వికలాంగుల మోడల్ కాలనీలో సీపీఎం పార్టీ గుడిసెల కమిటీ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వికలాంగుల కాలనీలో నీరులేక గుడిసెవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియచేశారు. గుడిసెవాసులకు మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందించాలనే డిమాండ్ చేశారు. వికలాంగుల కాళ్లు రోడ్డులేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వికలాంగుల కాలనీలో రోడ్డు నిర్మించాలని తెలియచేశారు. వీధిలైట్లు లేక వికలాంగులు చీకట్లో మగ్గుతున్నారని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగుల కాలనీలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించి వికలాంగుల మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలని అన్నారు.

# బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో అర్థిక సహాయం

***హాలియా, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:***

అర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ఏడుగురికి అర్థిక సహాయం చేశారు. అదివారం మండలంలోని వీర్లగడ్డతండా, పుల్లారెడ్డిగూడెం, అంజనేయతండా గ్రామాల్లో పాస్టర్ చెప్పగానే పౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అర్థిక సహాయం చేశారు. అదేవిధంగా స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ అర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు, గిరిజనులకు, వికలాంగులకు, అనాథలకు, వృద్ధులకు అసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు పమ్మి జనార్ధన్‌రెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నరేష్‌నాయక్, ప్రభావతి, ప్రదీప్, కౌన్సిలర్ రామకృష్ణ, రామిరెడ్డి, నాగెండ్ల



కృష్ణారెడ్డి, శివానందరెడ్డి, రమణారెడ్డి, శ్రీనుముదిరాజ్, అనుముల కోటేష్, లింగస్వామి, భాస్కర్‌రెడ్డి, వెంకన్నయాదవ్, జయంత్, గంగయ్య, భవాని తదితరులు ఉన్నారు.

## జిల్లా యాదవ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన మిరాల భాస్కర్ యాదవ్

***తంగళపల్లి, ప్రభాతవార్త :***

సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్డులో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా యాదవ సంఘం కార్యాలయాన్ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉండి, సమస్యల పరిష్కారానికి కుల బాంధవులు జిల్లా కార్యాలయాన్ని వేదిక చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని పేర్కొన్నారు. జిల్లా కార్యాలయ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలో భూమిపూజ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. జిల్లా కార్యాలయానికి స్థలాన్ని, నిధులను కేటాయించిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతగా త్వరలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇట్టి సభను యాదవులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్, రాష్ట్ర నాయకులు బండ నర్సయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేశం యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జెగ్గాని



మల్లేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్, జిల్లా నాయకులు గోద యాదగిరి యాదవ్, తోట్ల రాములు యాదవ్, బొబ్బల మల్లేశం యాదవ్, ఎలుక వెంకన్న యాదవ్, జడల శ్రీనివాస్ యాదవ్, పెద్దూరు ఫ్యాక్స్ చైర్మన్ కిషన్, తంగళపల్లి మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, నాయకులు బండి దేవేందర్ యాదవ్, నవీన్, చంద్రం, శ్రీనివాస్, ప్రశాంత్, వేణు, లచ్చయ్య, కొమురయ్య, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాన్ని ఆలంబనగా చేసిన ప్రతిభకు పట్టం

***నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త***

అక్షరాన్ని ఆలంబనగా చేసుకుని తనను తాను మలుచుకుంటూ ఆచార్యుడిగా ఎదిగిన క్రమం స్ఫూర్తి దాయకమని అటువంటి ప్రతిభకు పట్టం కట్టిన రాష్ట్ర ప్రభుత్వం. మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ఆచార్య అలువాల రవికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల విశ్వవిద్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. నల్లగొండ జిల్లా వాస్తవ్యులు అయిన ఆయన నిరుపేద కుటుంబం నుండి వచ్చి సర్వేల్ సాంఘీక సంక్షేమ పాఠశాలలో విద్యనభ్యసించి ఎన్జీకళాశాల నుండి పట్టభద్రులై ఉస్మానియా నుండి పిహెచ్‌డి, ఎంబిఏ పట్టాలను పొందారు. ఎంజియులో నియామకం తరువాత కామర్స్ అండ్‌బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా ఉపకులపతి



యొక్క ప్రత్యేక అధికారిగా సేవలందిస్తున్న ఆయనకు ఈ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాలలో బాగంగా విశ్వవిద్యాలయాలు మరియు అనుబంధ కళాశాలల అధ్యాపక కేటగిరిలో ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రకటిస్తూ ఉన్న విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఆశ్రమంలో వివాహ మహోత్సవం

***నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త***

శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమంలో బెజ్జికలు వాస్తవ్యులు గుండా సత్యనారాయణ కుమారుడు రాజశేఖర్ వివాహం సత్రం నిర్వాహకుల సమక్షంలో ఘనంగా నిర్వహింఎబడింది. తమ ఆశ్రమం ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం జరగడంపట్ల నిర్వాహ కులు హర్షం వ్యక్తం చేశారు. ఎవరయిన తమకు సంబంధించిన వేడుకలను ఇక్కడ జరుపుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ రంగా శేఖర్, గౌరవ అధ్యక్షులు మీల సోమయ్య, ఎల్వి కుమార్, ముఖ్య అతిథి నూనె రంగయ్య, చందా కృష్ణమూర్తి, కమిటి సభ్యులు పసునూరి శ్రీనివాసు లు, ఆకుల మల్లికార్జున్, తడకమల్ల చంద్రయ్య, ఓరుగంటి పరమేశం, గజవెల్లి యాదయ్య, ఉప్పల రామకోటయ్యల సమక్ష ంలో జరిగిన వివాహ వేడుకలలో అందరూ వధూవరులను ఆశీర్వదించారు.



## ప్రజలకు ఎల్లవేళలా నాణ్యమైన సేవలందించాలి - ఉషయ్య

***నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త***



రాజకీయాల్లో ఉన్నప్పటికీ కష్టపడి జీవనోపాధి సమకూర్చుకోవాలనే సంకల్పంతో డెయిరీ ద్వారా ప్రజలకు నాణ్యమైన పాలు, పాల సంబంధిత ఉత్పత్తులను అందజేయడానికి స్నేహ డెయిరీని నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మనబోలు ఎంపిటిసి కొంపల్లి సైదులును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అభినందించారు. ఆదివారం డెయిర పార్లర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా నాణ్యమైన సేవలందిస్తూ వృద్ధిలోకి రావాలని కోరుకున్నారు.

నల్లగొండ వార్త

## ఆపదలో ఉన్నవారికి "చేయూత"

### పలువురి కుటుంబాలకు 25వేల ఆరిక్ధ సాయం

***నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త***



ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ "చేయూత" అందజేశారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ ' చిరుమర్తి మనోజ్ కుమార్. ఆదివారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చింతకింది అనిల్ ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం మనోజ్ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అంజేశారు. గ్రామంలోని చిరుమర్తి కృష్ణమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని ఆమె నివాసానికి వెళ్ళి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకుని రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రామోజు(వడ్ల) సోమయ్య కుమారుడు నరసింహ అనారోగ్యం కారణంగా బాధపడుతుండగా వారిని పరామర్శించి రూ.5వేల ఆర్థిఖ సహాయాన్ని అందజేసి వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబాలకు ఎటువంటి అవసరమయిన సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు.

## ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

***ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :***

టీఎంకెజేఎఫ్ ద్వితీయ ప్లీనరి సన్నాహక సమవేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడు అడప సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6న బుధవారం హైదరాబాద్‌లోని ఎస్వీఐటి కాలేజ్‌లో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో సీటు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

***కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :***



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన విద్యార్థి వడ్లూరి విశాల్ దేశవ్యాప్తంగా సెంట్రల్ యూనివర్సిటిలలో ప్రవేశాల నిమిత్తం నేషనల్ టెస్టింగ్ ఏజెనీస నిర్వహించే పి.జీ ప్రవేశ పరీక్షలో ఎం.ఎ తెలుగు విభాగంలో జాతీయ స్థాయిలో 40వ ర్యాంకు సాధించినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మినర్సింహం తెలిపారు. విశాల్ రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన విద్యార్థి, ఇంటర్మీడియెట్ రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేయగా డిగ్రీ కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశాడు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తు ప్రోత్సహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ర్యాంకు సాధించిన విద్యార్థిని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, అభినందించారు.

# ధరలు అదుపు చేయడంలో బిజెపి ప్రభుత్వం విఫలం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అదుపు చేయడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమ ర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ ఆదివారం చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి గ్రామపంచాయితీ ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో చమురు, గ్యాస్ ధరలు బారెడు పెంచి ఎన్నికల దృష్ట్యా జానెడు తగ్గించడం విడ్డూరంగా ఉందన్నారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేదలను దోచుకుని కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందని దీన్ని ప్రజలంతా గమనించాలని, సరైన సమ య ంలో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మెట్టు నరసింహ, మెట్టు పరమేష్, మెట్టు మల్లేష్, చంద్రయ్య, బాతరాజు ఇస్తారి, రవి, గోపాల్, మేడి చంద్రయ్య, పాపయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బాతరాజు వంశీ, జక్కల సతీష్, బూడిద వెంకటేష్, మెట్టు శివ తదితరులు పాల్గొన్నారు.



# పెరిక గోపాల్ 21వ వర్ధంతి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

పెరిక గోపాల్ 21 వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళ్ళు అర్పించిన వివిధ రాజకీయ నాయకులు, దళిత సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి పెరికగోపాల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు 21వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని వారి విగ్రహం దగ్గర నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పెరిక గోపాల్ కుమారులు పెరిక ఉమా మహేశ్వర్‌రాజ్,పెరిక కరణ్ జయ రాజ్, పెరిక వినాయక్‌రాజ్‌తో పాటు నల్లగొండ మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,బొర్రసుధాకర్, బిఆర్ఎస్ పట్టణ నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మునాస వెంకన్న, కౌన్సిలర్ ఖయ్యుమ్ బేగ్,పెరిక రమేష్,పెరిక రాజు, పెరిక నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కత్తుల జగన్ మాస్ అధ్యక్షులు దళిత సంఘాల ఐకాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిదల నవీన్‌కుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రేఖల సైదులు, ఎమ్మార్పిఎస్ నాయకులు కొండేటి మహేష్,సీనియర్ నాయకులు ముంతాజ్ అలీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ, యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి షేక్ యూసుఫ్,బిసి సంఘం నాయకులు నగేష్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరికలు...

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన ముదిరాజ్‌లు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్‌కు ఓటువేయాలన్నారు. బీసీ బహుజన బిడ్డనైనా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్‌కు ఓటువేసే ప్రజలను చైతన్యపరిచి ముంపు గ్రామాల కు న్యాయం జరిగే విధంగా ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకుండా ఇప్పటికి సమస్యలు తీర్చలేక ఇబ ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటి కింద ఐదు లక్షల మరియు ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు బోనాల రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఇర్గాల గణేష్, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు కుర్మ రవి, వంగాల శరత్, వంగ పర్శరాములు, కత్తి కనకయ్య, ఎర్రం ఆగయ్య, బొమ్మల ఎల్లయ్య, ఎంబేరి దేవరాజ్, బొమ్మ తిరుపతి పాల్గొన్నారు.

# మార్కండేయ దేవాలయంలో గీతా పారాయణం...

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల గీత ప్రచార సమితిచే మండల కేంద్రంలో శివభక్త మార్కండేయ దేవాలయంలో గీతా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా ప్రచార సమితి అధ్యక్షులు కోడం నారాయణ మాట్లాడుతూ భగవద్గీత విశ్వవ్యాప్తమైనదని, ఏ ఒక్క కులానికి, మతానికి చెందినది కాదని అన్నారు. భగవద్గీతను పారాయణం చేయడం వలన మానవులు పునీతులు అవుతారని అన్నారు. అతి పవిత్రమైన, పురాతన మైన గ్రంథమని రోజుకు ఒక్క శ్లోకమైనా పఠించి, అందులోని నీతిని గ్రహించాలని అన్నారు. జీవితాన్ని ఆదర్శ ప్రాయంగా మార్చుకోవాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ దైవ కార్యక్రమంలో రామాలయ మిత్ర కమిటీ అధ్యక్షులు బండి తిరుపతి, పద్మశాలీ సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం, ఎంపిపి పడిగెల మానస రాజు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్న, మచ్చ శ్రీనివాస్, సామల రమేష్, గనగోని శ్రీనివాస్, మోర రవీందర్, తెంబరవేని రాము, శ్యాం, శ్రీనివాస్, దోర్నాల జయరాంరెడ్డి, గీతా ప్రచార సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన సిదార్థ

వేములపల్లి, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

భారతీయ రాష్ట్ర సమితి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని ఆపద సమయంలో అండగా ఉంటామని నల్లమోతు సిద్దార్థ అన్నారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఉత్తెర్ల శ్రీనివాస్ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డితో కలిసి రావులపెంట గ్రామంలోని శ్రీనివాస్ నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను సిదార్థ పరామర్శించారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రయ్య, ఉపసర్పంచ్ తరి సైదులు, వార్డు మెంబర్లు శీలం సైదులు, తదికొప్పుల వెంకటేశ్వర్లు, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, కత్తుల సైదులు, మల్సూర్, శీలం జగన్, నల్లమేకల నవీన్ పాల్గొన్నారు.






# ఆలయ అభివృద్ధి పనులకు రూ. 50 వేలు విరాళం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)



మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ సీతా రామాంజనేయ సహిత అ ంబిక జగదీశ్వరాలయం అభివృద్ధి పనుల కోసం అదే గ్రామానికి చెందిన తిర్మలదాసు లింగయ్య - పార్వతమ్మల కుమా రుడు ప్రవాస భారతీయుడు తిర్మలదాసు శ్రీనివాస్ - ఉమారాణి దంప తులు రూ. 50 వేలు విరాళం పంపించారు. ఈ మేరకు నగదు విరాళాన్ని తన తండ్రి లింగయ్య ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి దర్శనం చేయించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలి పారు. దాత కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# ఆలయంలో నాటేందుకు మొక్కలు అందజేత

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)



మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన నాతి ముత్తిలింగం ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం మొక్కలు నాటేందుకు తన స్వ ంత డబ్బులతో కొనుగోలు చేసిన కొబ్బరి, రుద్రాక్ష, మామిడి, నిమ్మ, రకాలైన సుమారు 20 మొక్కలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్క రించారు. ఆలయంలో నాటేందుకు మొక్కలు అందజేయడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ ఛైర్మన్ ఉప్పరబోయిన స్వామి, మునుగోటి లింగయ్య, గంగాపురం భాస్కర్‌గౌడ్, మిర్యాల జగన్నాథం, గురిజ శంకరయ్య, రుద్రారపు శ్రీను, ఆలయ పూజారి భోగ మహేష్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

# పోచమ్మ పండుగకు హాజరైన బొక్క జైపాల్‌రెడ్డి

బీబీనగర్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)



బీబీనగర్ పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ కాలనీ, బాగ్ దాయర్ గ్రామంలోని పోచమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, నిర్వాహకులు పొట్ట నవీన్, బిఆర్ఎస్‌వి నాయకులు జక్కి నరేష్, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పొట్ట అంజి, పుట్ట పకీర, పొట్ట వెంకటేశం, కాలనీ వాసులు తదితరులున్నారు.

# మ్యూజియం భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**నాగారం 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న బౌద్ధుని శిలా సంపదను భద్రపరుచుట కొరకు బౌద్ధుని గుట్ట కింద నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక మ్యూజియం భవనం ఏర్పాటు పనులను ఆదివారం జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యూజియం భవనం ఏర్పాటు పనుల గురించి అధికారులు కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన మ్యూజియం భవనంను నిర్మించాలని వారిని ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవడం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపెయిన్‌ను ఆయన సందర్శించి ఓటు హక్కు నమోదు వివరాలను బిఎల్ఓల నుండి అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, పురావస్తు శాఖ ఏడి నాగరాజు, పంచాయతీరాజ్ డిఈ కొండయ్య, ఏఈ రవికుమార్, ఆర్ఐ లక్ష్మినారాయణ, సర్పంచ్ గట్టు నరసింహరావు, సిబ్బంది యాకయ్య, కార్తీక్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రజలకు, ఆపదలో ఉన్న వ్యాధిగ్రస్థులకు బ్లడ్ అందించడమేకాకుండా వివిధ సేవా కార్యక్రమాలు పేదవారికి అతి తక్కువ ధరలో జనరిక్ మెడికల్ షాపుల ద్వారా మందులు అందిస్తున్నారు. అదేవిధంగా చనిపోయిన డెడ్‌బాడీని స్మశాన వాటికకు తీసుకు వెళ్లడానికి మహాప్రస్థానం వాహనం, చనిపోయిన డెడ్‌బాడీని కొన్ని గంటలపాటు ఇంటి వద్ద ఉంచుకోవడం కోసం ఫ్రీజర్, వ్యాధిగ్రస్తులు ఆక్సిజన్ అందక ఇబ్బంది పడుతున్న వారికి ఫ్రీగా ఆక్సిజన్ కాన్సెంటర్స్‌తోపాటు వృద్ధులకు హెల్త్‌క్యాంపులు, ప్లేట్‌లెట్స్ జిల్లా ప్రజలకు తక్కువ ధరలకు సేవలు అందుతున్నాయి. ఈ సేవలను గుర్తించిన రెడ్‌క్రాస్ నేషనల్ ఢిల్లీసంస్థ జిల్లా ప్రజలకు రూ.75లక్షల విలువగల మొబైల్‌బ్లడ్ కలెక్షన్ అంబులెన్స్‌ను రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు తమిళసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా ఆదివారం రాజ్‌భవన్‌లో జెండా ఊపి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ చైర్మన్ అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మేనేజింగ్‌కమిటి, యూత్ రెడ్‌క్రాస్ చక్కటి సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు జిల్లాస్థాయిలో చేపట్టాలని కోరారు. బ్లడ్ బ్యాంక్ సెంటర్‌కు ఏసి విరాళంగా ఇచ్చిన మిరియల యాదగిరిని శాలువాతో సత్కరించి అభినందిస్తూ రెడ్‌క్రాస్‌సంస్థలకు దాతలు విరాళాలు అందించాలని కోరారు. మొబైల్ బ్లడ్ కలెక్షన్ అంబులెన్స్‌ను త్వరలోనే జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రమోహన్, రాజ్‌భవన్ జాయింట్ సెక్రటరీలు జె.భవానిశంకర్, రఘుప్రసాద్, ఏవో కోటిరెడ్డి, నల్లగొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏసిహెచ్. పుల్లారావు, స్టేట్ యూత్ కోఆర్డినేటర్ రమణ, జిల్లా రెడ్‌క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎంసి నెంబర్స్ ఈశ్వరయ్య, సరస్వతి, లైఫ్ నెంబర్స్ సత్తయ్యగౌడ్,మోహన్‌రెడ్డి, అకౌంటెంట్ సద్దాం హుస్సేన్ తదితరలు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమ శిబిరాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ పట్టణం హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల 97,98,99,100,101 పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా పటిష్ట ఓటర్ జాబితా రూపొందించాలని అన్నారు. ఓటర్ నమోదు, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అడిగి తెలుసుకొని రిజిష్టర్‌లు పరిశీలించారు. డబుల్ ఓటర్లను పరిస్థితిలోనూ ఓటర్ జాబితాలో లేకుండా చూడాలన్నారు. అదే విధంగా చనిపోయిన ఓటర్లకు సంబంధించిన వివరాలు మరణం పత్రము లేదా కుటుంబ సభ్యుల చేత నిర్ణిత ఫారంలో వివరాలు సేకరించి తొలగించాలన్నారు. 1 అక్టోబర్ 2023నాటికి 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బిఎల్ఓ లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,తహశీల్దార్ సరోజ, పావని, తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్న స్తితిలో 50 ఫీట్ల రహదారి

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని సరస్వతి శిశుమందిర్ సమీపంలో ఉన్న 50 అడుగుల రహదారి గుంతలమయమై అధ్వాన్నస్థితికి చేరుకుంది. చిన్న వర్షం కురిసినా గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా కమలానగర్, పాతనేరేడుచర్ల, శివాజీనగర్, విదా ్యనగర్ తదితర ప్రాంతాల నుండి ప్రతి నిత్యం కొంతకాలం నుండి ఈ రహదారిని పరిరక్షించాలని స్థానికులు ఉద్యమిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సిసి రోడ్డును నిర్మించి స్థానికుల ఇబ్బందిని తొలగించాలని



గుంతలమయమైన 50 ఫీట్ల రహదారి

# ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి





**- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**భువనగిరి ప్రభాతవార్త :** ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి కోరారు. ఆదివారం ఆయన బొమ్మలరామారం మండలంలోని రామలింగంపల్లి 15, రంగాపురం 20 నెంబర్లు పోలింగ్ కేంద్రాలలో నిర్వహించబడుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, నూతన ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులకు అవకాశం కల్పించడం జరిగిందని, ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, వయసు, అర్హత గల ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులు, ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో, ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని, పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎందమంది పేర్లు నమోదు చేసుకున్నారు. వారిలో 18 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు, వారి వద్ద నుండి సేకరించిన ధ్రువీకరణ పత్రాలు తదితర వివరాలను ఆరా తీశారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మృతి చెందిన వారు మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ రామానుజాచారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కనే బెల్ట్ షాపులు

**-చోద్యం చూస్తున్న ఎక్సైజ్ పోలీస్ అధికారులు**

**మోత్కూరు ప్రభాతవార్త :** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని జామ చెట్ల బాయి గ్రామ కేంద్రంలో రోడ్డు పక్కనే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా ఎక్సైజ్ పోలీస్ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం బెల్ట్ షాపుకు రేకుల చాటు లేకుండా రోడ్డుపైననే బెల్టు షాపులు అమ్మడంతో జామ చెట్ల బాయి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ మహిళలు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. రోడ్డుపైననే మద్యం సేవిస్తూ మహిళలకు ఇబ్బందుల గురి చేస్తున్నారని, పలు మార్లు స్థానిక పోలీసులకు విన్నవించిన మోత్కూర్ పోలీసులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవిస్తూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, అంతే కాకుండా సిగరెట్లు తాగుతూ వెకిలి చేష్టలు చేస్తున్నారని యాదాద్రి భువనగిగి జిల్లా ఏసీపీ డీసీపీ, రామన్నపేట సీఐ మోత్కూర్ ఎస్ఐ చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరారు.



# అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి : అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :
18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్నరావుపల్లి, బట్టుగూడెం, జంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు తీరును సమీక్షించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, బిఎల్‌ఓలు తదితరులున్నారు.

# అర్హులంతా ఓటర్లుగా నమోదు కావాలి

## బి.యల్.ఓ లకు కిట్ల పంపిణి

## పోలింగ్ కేంద్రం పరిశీలన

## జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావు

సూర్యాపేట,సెప్టెంబర్03 నప్రభాతవార్త :
జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియ ఎక్కువ శాతం జరగాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం రోజున స్పెషల్ సమ్మరీ రివిజన్లో భాగంగా సూర్యాపేట లో గల 65 పోలింగ్ కేంద్రం అలాగే నాగారం మండలం ఫణిగిరి లోని 279, 280, 281 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇ. సి. ఐ నిబంధనలకు లోబడి జిల్లాలో శనివారం , ఆదివారం 2,3 తేదీలలో ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. బి.యల్.ఓ లు పోలింగ్ కేంద్రాల్లో ఉండి ఓటరు నమోదు కోసం మార్పులు , చేర్పుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. బిఎల్‌ఓ లపై పర్యవేక్షణ కొరకు సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. పి.యస్. నెంబర్ 65 లో ఫామ్ 6 ద్వారా 16 దరఖాస్తులు , 7 ద్వారా 3, అలాగే 8 ద్వారా 12 దరఖాస్తులు అందాయని అలాగే పణిగిరిలోని 279, 280, 281 పోలింగ్ కేంద్రాలలో ఫామ్ 6 ద్వారా 7 దరఖాస్తులు వచ్చాయని బి.యల్.ఓ లు వివరించారు అనంతరం కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల ద్వారా అందిన దరఖాస్తులను వెంటనే విచారణ చేపట్టి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బి.యల్.ఓ యాప్ లపై సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ బి.యల్.ఓ లకు 12 వస్తువులతో ఉన్న బి.యల్.ఓ కిట్లను అందచేశారు. రెండు రోజులప్రత్యేక ప్రచార కార్యక్రమం లో భాగంగా అదనపు కలెక్టర్లు , ఆర్డీవోలు, తాసిల్దార్లు బూత్ స్థాయిలో పర్యటించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో కొత్తగా 18, 19 ఏళ్ళు నిండిన యువత ఓటు నమోదు చేయడంలో . బీఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఫామ్ 6 ద్వారా 1712, ఫామ్ 7 ద్వారా 115, అలాగే ఫామ్ 8 ద్వారా 634 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు సూర్యాపేట శ్యామ్ సుందర్ రెడ్డి, నాగారం తహసీల్దార్ బ్రహ్మయ్య, బి.యల్.ఓ లు వసంత, నాగలక్ష్మి, సంధ్య, బి.యల్.ఓ సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వివోఏలు

## - జీతం పెంపుపై హర్షం వ్యక్తం చేసిన సంఘాల నాయకులు





మునుగోడు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త
గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ ద్వారా ఇందిరా క్రాంతిపథకంలో పని చేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు జీతాలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వివోఏల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మండలకేంద్రంలోని అంబేద కర్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి వీవోఏలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు బండ పురుషోత్తమరెడ్డి హాజ రయా ్యరు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17,608 మంది వివోఏలు లబ్ది చేకూర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దీంతో మండల కేంద్రంలో పని చేస్తున్న 41మంది వివోఏలకు జీతాలు పెరిగి జీవన అభివృద్ధి పొందుతారని అన్నారు. గ్రామస్థాయిలో పేదరికం నిర్మూలనే లక్ష్యంగా రాష్ట ్ర ప్రభుత్వం అడుగులు వేస్తుం దన్నారు. గ్రామాలలో గ్రామ సంఘాలను బలోపేతం చేసి సంఘ సభ్యులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందన్నారు. రూ.3,900ల గౌరవ వేతనంనుండి రూ.5వేల వేతనం పెంచుతూ అదనపుసహాయంగా గ్రామ సంఘం నుండి రూ.3 వేలను తీసుకొనుటకు వెసులుబాటు కల్పిస్తూ మొత్తం రూ.8వేలు జీతాలను ప్రభుత్వం వివోఏలకు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, ఈద శరత్‌బాబు, వివోఏల సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి వెంకన్న, మండల అధ్యక్షుడు పిట్టల రఘు, కార ్యదర్శి పోలోజు అహల్య, మేకల సునీతరెడ్డి, తులసి, సుఖేందర్, భిక్షం, కృష్ణమూర్తి, హుస్సే న్,పద్మ, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

### జీతం పెంపు హర్షం వ్యక్త ం చేస్తున్న వివోఏల మండల ఉపాధ్యక్షురాలు కొంపెల్లి సుజాత ..

రాష్ట్ర ప్రభుత్వం వివోఏల జీతాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు వివోఏల మండల ఉపాధ్యక్షురాలు కొంపెల్లి సుజాత హర్షం వ ్యక్తం చే ని ం ది. గ్రామాలలో సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా పేదరిక నిర్మూలన చేస్తున్నామని అనా ్నరు. గ్రామ సంఘాలను సరైన సమయంలో సమావేశం ఏర్పాటు చేసి పుస్తక నిర ్వహణలో కీలకపా త్ర పోషిస్తున్నామన్నారు. గ్రామ సంఘబంధం, బ్యాంక్ లింకేజీతోపాటు శ్రీనిధి ద్వారా సభ ్యలకు రుణాలు కోరిన వెంటనే సకాలంలో అందించే విధంగా చూస్తున్నామన్నారు. అందుకు మా సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమ ంత్రి కెసిఆర్ గ్రామీణ పేదరిక నిర్మూలనసంస్థ ద్వారా ఐడికార్ ్డ, డ్రస్‌కోడ్, ఆరోగ్య బీమా వర్ ్తంపజేస్తూ మా కోరికలను నెరవేర్చారన్నారు. అందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలకు రుణపడి ఉంటామని తెలిపారు.

# పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో చిలుముల బాల్‌రెడ్డి అధ్యక్షతన నల్లగొండలో ఉపాధ్యాయ దినోత్స వ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులకు (116 మంది ఉపాధ్యాయులు) అవార్డ్స్ ప్రధానం చేసారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రాచీన కవుల వారుసులు డాక్టర్ కావూరి శ్రీనివాసశర్మ, కంచర్ల శ్రీనివాస్‌రావు, గిడుగు వెంకటేశ్వర్‌రావు, మున్నెల్లి శివశంకరయ్య, అతిథులుగా డివియస్ ఫణికుమార్, పిఆర్‌టియు టిఎస్ నల్లగొండ, కాలం నారాయణరెడ్డి జనరల్ సెక్రటరీ పిఆర్‌టియు టిఎస్, కోమటిరెడ్డి నర్సింహ్మారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పిఆర్‌టియు టిఎస్, మున్నీర్ అహ్మద్ చైర్మన్ జనయిత్రి ఫౌండేషన్ మిర్యాలగూడ మరియు జాని అఫ్జన్ ప్రధానకార్యదర్శి కత్తుల హరి పాల్గొన్నారు.




# మైనార్టీ బాలికల బాలుర హాస్టల్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలి



## - మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌కు కంచర్ల వినతి

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాల శాశ్వత భవన నిర్మాణం, ఎస్‌ఎల్‌బిసి బాలుర మైనార్టీ కళాశాల భవనం, హాస్టల్ భవన నిర్మాణం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏరా ్పటు చేయాలని ఆదివారం నల్లగొండ పట్టణానికి విచే ్చసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ మహ్మద్ ఇంతియాజ్ ఇషాక్‌కి నల్లగొండ శాసనసభ ్యలు కంచర్ల భూపాల్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఇందుకు అవసమగు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కా వలి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రాజేందర్‌రెడ్డి, మైనార్ ్టి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ విష్ణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంట ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ,3సెప్టెంబర్,ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంఅని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 30మందికి సిఎం సహాయనిధినుంచి మంజూరు అయిన రూ.8.60 చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడని అన్నారు.ఆపద సమయంలో వైద్య ఖర్చులకోసం బాధిత కుటుంబాలకు అందజేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సిఎం సహాయనిధి చెక్కులను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కేతావత్ బాలు,జడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్,వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ,రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,ముడావత్ జయప్రకాష్‌నారాయణ,రేపని ఇద్దయ్య, తౌఫిక్ ఖాద్రి,సత్తిరెడ్డి, బాబా, సూరి,తదితరులు పాల్గొన్నారు.

# వార్త ఎఫెక్ట్..



చింతలపాలెం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : పులి(చింత)ల తీరానా . అనే కథనంపై అధికారులు స్పందించారని ఆ గ్రామ సర్పంచ్ కొమ్ము గురవయ్య తెలిపారు. మండలపరిధిలోని పులిచింతల ప్రాజెక్ట్ కాలనీ (పునరావాస కేంద్ర) గ్రామ సమస్య కథనంపై అధికారులు స్పందించారు. అమయ్‌కుమార్ సూర్యపేట జిల్లా కలెక్టర్‌గా ఉన్నపుడు కృసియల్ ఫండ్ నుండి మౌలిక వసతుల కల్పనకు 2019 సంవత్సరంలో మంజూరు చేసిన సుమారు రూ.26లక్షలకు సంబంధించి ఫైల్ మరుగునపడి పోయింది. వార్త దినపత్రిక నందు ఆగస్ట్ 18, 2023వ తేది ప్రచురితమైన పులి(చింత)ల తీరేనా అనే కథనంపై అధికారులు స్పందించి రూ.26లక్షలకు సంబంధించి మంజూరు జరిగిన ప్రోసీడింగ్స్ కాపీ, సంబంధిత డాకు ్యమెంట్స్ తీసుకురమ్మని అధికారులు సమాచారం ఇచ్చినట్లు గ్రామ సర ్పంచ్ తెలిపారు.

# ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,3సెప్టెంబర్,ప్రభాతవార్త:

కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు వయోజనులైన వారందరినీ నిర్ణీత సమయంలోగా ఓటర్లుగా నమోదు చేయడంతోపాటు పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకొరకే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు.దీనిలోభాగంగా ఆదివారం మండలంలో 48 పోలింగ్ కేంద్రాలలో స్థానిక బూత్‌స్థాయి అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాలలో కొత్త ఓటరు ధరఖాస్తులతో పాటు డబల్ ఓట్లు, చనిపోయినవారి ఓట్ల తొలగింపు సవరణలపై ధరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు.ఈ నెల 2,3 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాలలో ఫారం 6ద్వారా సుమారుగా87,ఫారం 7 ద్వారా 191,ఫారం 8ద్వారా 39మంది ధరకాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ శిబిరాలను ఆయా సూపర్వైజర్లు స్వయంగా పర్యవేక్షించి బూత్‌స్థాయి అధికారులకు పలు సూచనలు చేయడంతోపాటు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సహకారంతో ఎలాంటి తప్పులు లేకుండా అప్రమత్తంగా,పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి సహక రించాలని ,ఈనెల 11వరకు నూత నంగా ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని,ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరార ు.ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు,ఎంఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్,తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముత్యాలమ్మ జాతర

మఠంపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గ్రామ దేవతల జాతర్లు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని యాతవాకిళ్ల గ్రామంలో బోనాల పండుగకు ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ దేవతలను దర్శించుకొనిపూజా కార్యక్రమాల్లో పాల్గొనా న్నరు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పిస్తే వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖ శాంతులతో ఉంటారని తెలంగాణ పల్లెల్లో గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించడం ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీ వస్తుందని ఆయన అన్నారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పల్లె దవాఖానా భవనానికి శంకుస్థాపన చేశారు. ముందుగా వర్ధాపురం గ్రామంలో బోనాల పండుగలో పాల్గొని యాతవాకిళ్ల విచ్చేసిన



ఆయనకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

వలిగొండ, ప్రభాతవార్త :

ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. ఆదివారం వలిగొండ పట్టణంలోని ప్రభుత్వ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌లు 250,251,252,253లో కొనసాగుతున్న సవరణ, నమోదును ఆయన తనిఖీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరిని ఓటరుగా నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటు నమోదు కేంద్రాలలో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని అన్నారు. నూతన ఓటరు నమోదు ఫారం 6, తొలగింపు కొరకు



7, అర్హులందరూ ఫారం 8తో ధరఖాస్తు చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీ.శ్రీనివాసరెడ్డి, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.




# అధ్వాన్న స్తితిలో 50 ఫీట్ల రహదారి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని సరస్వతి శిశుమందిర్ సమీపంలో ఉన్న 50 అడుగుల రహదారి గుంతలమయమై అధ్వాన్నస్థితికి చేరుకుంది. చిన్న వర్షం కురిసినా గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా కమలానగర్, పాతనేరేడుచర్ల, శివాజీనగర్, విదా ్యనగర్ తదితర ప్రాంతాల నుండి ప్రతి నిత్యం కొంతకాలం నుండి ఈ రహదారిని పరిరక్షించాలని స్థానికులు ఉద్యమిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సిసి రోడ్డును నిర్మించి స్థానికుల ఇబ్బందిని తొలగించాలని కోరుతునా న్నరు.

# ఇరువర్గాల మధ్య ఘర్షణ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లో పట్టపగలే ఇరువర్గాలు కత్తులు, గొడ్డళ్లతో దాడులు చేసుకున్న సంఘటనలో ఒక వ్ యక్తి తలకు తీవ్రగాయాలై, మరో నలుగురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా బాలస్వామి అనే వ్యక్తి ఇంటిపై ఆంధ్ర ప్రాంతం గిద్దలూరుకు చెందిన వ్యక్తులు 2 కార్లు, బొలేరా వ్యాన్‌ల వంటి హనాల్లో వచ్చి బాలస్వామి ఇంటిపై మూకుమ్మడిగా దాడి చేశారని, ఇంటిలో ఉన్న ఫర్నీచర్, ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారన్నారు. అడ్డు వచ్చిన వారిపై కత్తులు, చాకులు, పొడుగు కత్తులతో దాడికి పాల్పడ్డారన్నారు. గొడవకు అసలుకారణం రాఖీ పండుగ రోజు మాటకు మాట పెరిగి చిన్న గొడవ అయిందన్నారు. నాగేశ్వరరావు అనే వ్యక్తి ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి రౌడీలను తీసుకు వచ్చి బాలస్వామి ఇంటిపై మూకుమ్మడిగా దాడులు

# యాదాద్రి ఆలయం మాడవీధులలో పాదరక్షలతో భక్తులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయ ప్రాంతంలో ఆదివారం భక్తులు ఆలయ పవిత్రతకు భంగం వాటిలేల ఆలయ మాడ వీధులలో పాదరక్షలతో తిరుగుతూ పశ్చిమ రాజగోపురం వద్ద గల వేయించేపు మండపం వరకు రావడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ అధికారులు కానీ ఆలయ భద్రత సిబ్బంది కానీ నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమ పవిత్రమైన ఆలయానికి వచ్చే భక్తులు ఈ విధంగా పాదరక్షలతో తిరగడం పట్ల భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యువతకు నిరుద్యోగ భృతి అందిస్తాం

గుండాల ప్రభాతవార్త:



మండలంఓలని తుర్కలషాపురం గ్రామంలో కాంగ్రెస్ పాఈర్ట ఆధ్వర్యంలో దళిత వాడలో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, వ్రపతి నిరుద్యోగునికి మూడు వేల నిరుద్యోగ భృతి ప్రతినెల అందిస్తామని అన్నారు. 2 లక్షల వరకు బ్యాంకు లోన్లు మాఫీ చేస్తామని అన్నారు. దళిత డిక్లరేషన్‌లో భాగంగా పదో తరగతి చదివిన దళితులకు రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15వేలు, డిగ్రీ పాస్ అయిన వారికి రూ.20వేలు, పీజీ పాస్ అయిన వారికి రూ.5లక్షలు అందించి ఉన్నత విద్య కోసం వాళ్ళని ఆదుకుంటామని అన్నారు. దళితుల అందరికీ కూడా ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని అన్నారు. దళితుల అందరికీ కూడా ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఈరోజు ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమీ లేదని అన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 500కు గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో బీసీలను గౌడ్స్‌ను గొల్ల కురువలను ఇతర అన్ని కులాలను మోసం చేసి కేసీఆర్ కుటుంబం బాగు పడింది అని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సంపాదన మీద ఉన్న సోయి అభివృద్ధి మీద లేదని, ఈ ప్రాంతం అన్ని రకాలుగా వెనుబడిపోయిన పట్టించుకున్న నాధుడే కరువైపోయాడాని అన్నారు. ఈరోజు దళిత బందిష్తా గోర్లు ఇస్తా బర్లిస్తా అని మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు మీ ముందుకు వస్తున్నారని అన్నారు. దళితలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆ తర్వాత గ్రామస్థులు, కార్యకర్తలతో పల్లె నిద్ర చేశారు. ఉదయం గ్రామంలో కలయతిరుగుతూ రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఏలూరు రామ్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, చిందం ప్రకాష్, గాని రామచంద్రు, అనపర్తి యాదగిరి, ఎంపీటీసీ కోర్ణ నరేష్, పొన్నగాని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**
భూదాన్ పోచంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జరిగే ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రరెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో పార్టీ శాఖ సమావేశం అందల శీను ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మతాలను ప్రేరేపిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరల పేరుతో ప్రజలపైన అధిక భారం మోపుతుందని అన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు అశోక్, బిక్షపతి, గంగారెడ్డి, నరసింహ, నర్సిరెడ్డి, యాదయ్య, బాత్క బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలీ రాజకీయ శంఖారావం సభకు బయలుదేరిన రఘునాథపురం వాసులు

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం యాదగిరిగుట్ట మండలాల్లో గల వివిధ గ్రామాల పద్మశాలి కుల బాంధవులతో రఘునాథపురం సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బోద్దుల నాగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీశైలం, బింగి శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ జిల్లా కార్యదర్శులు గంజి పాండురంగం బోద్దుల వెంకటేశం గుర్రం సిద్దిరాములు ఆధ్వర్యంలో రాజాపేట మండల యాదగిరిగుట్ట మండలాల్లో గల గ్రామాలు రఘునాథపురం, చిన్న గౌరాయపల్లి, సాదివెల్లి రాజాపేట, బేగంపేట, చల్లూరు, సింగారం, పాముకుంట, కాల్వపల్లి, బొందుగుల, దూది వెంకటాపురం, నమిలే రేణిగుంట మల్లగూడెం, మాసాయిపేట గ్రామాల పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో 8 బస్సులు ఇతర వాహనాలలో 600 మందికి పైగా పద్మశాలి కుల బాంధవులందరూ కలిసి ఆదివారం రోజున జరిగిన కొండ లక్ష్మణ్ బాపుజీ ప్రాంగణం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఎల్బీనగర్ హైదరాబాద్ పద్మశాలి రాజకీయ శంఖారావం బహిరంగ సభ సమావేశమునకు బయలుదేరారు.



## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యి ఉండాలి

### -రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి ప్రభాతవార్త:**
అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై ఉండాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ. భాస్కరరావు కోరారు. ఆదివారం ఆయన బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి 124, 125, చిన్న రావులపల్లి 128, బట్టుగూడెం 129, 130, జనంపల్లి 133 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను పరిశీలిస్తూ బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఓటర్లు నమోదు, మార్పులు, తొలగింపులకు వివరాలను పరిశీలిస్తూ బూత్ లెవల్ ఆఫీసర్లు పోలింగ్ కేంద్రం పరిధిలో అక్టోబరు 1నాటికి 18 సంవత్సరాలు వారిని గుర్తించి ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన ఓటర్లు ఉన్నట్లయితే కుటుంబ సభ్యుల ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం, ఫారం-7 ద్వారా నమోదు చేసి ధ్రువీకరించి పంపించాలన్నారు. ఒకే ఇంటి నంబరుపై ఎక్కువమంది ఓటర్లు ఉన్నట్లయితే స్వయంగా వెళ్లి పరిశీలించాలని, ఫోటో కరెక్షన్, డబుల్ ఎంట్రీ, ఇతర పొరపాట్లు లేకుండా సరి చేయాలన్నారు. పోలింగ్ బూత్ పరిధిలోని అర్హులైన ప్రతీ ఓటరు వివరాలు పక్కాగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీధర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## రజక సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్‌తో కలిసి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కాగా ఎమ్మెల్యే కాన్స్టెన్సీ డెవలప్‌మెంట్ నిధుల నుండి మంజూరైన రూ.4లక్షలతో రజక సంఘ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, పెద్ద మనుషులు ఎడ్లపల్లి స్వామి, అరెల్లి గంగాధర్, ఎడపల్లి శ్రీనివాస్, నడ్పి నర్సయ్య, నాయకులు జాజాల జగన్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

### -మండల అధ్యక్షులు పారునంది జలపతి

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
ఇటీవల మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో దళిత యువకులు దొంగతనం చేశారనే నేపంతో చిత్రవధలు చేస్తూ, తీవ్రంగా కొట్టిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షులు పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి పట్టణా నికి చెందిన చాకలి రాములు తన మేకలను దొంగిలించారనే నేపంతో దళిత యువకులైనా తేజ,కిరణ్ ను కాళ్ళు చేతులు కట్టేసి తలక్రిందులుగా వేలాడదీసీ క్రింద మంటపెట్టి నరకం చూపించిన రాములు అతని బార్య,కుమారున్ని అదుపులోకి వెంటనేఅదుపులోకి తీసుకోవాలని అన్నారు. ఇట్టీ అవమానాన్ని భరించలేక అదృశ్యమైన కిరణ్‌కు ఏమైనా అపాయం జరిగితే పూర్తిబాద్యత చాకలి రాములు కుటుంబం బాద్యత వహించాలని డిమాండ్‌చేశారు. బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని, రానున్న రోజుల్లో ఇలాగే దళితులపై దాడులు చేస్తే వారిపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు..



## సూర్యాపేట వార్త

## ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**మోతె, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని కోదాడ ఆర్డిఓ సీహెచ్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో పారం 6, 7, 8 లను ఆన్లైన్ నమోదులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం మండలంలోని నామవరం గ్రామంలోని ఓటరు నమోదు పోలింగ్ కేంద్రంను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. ఓటరు జాబితాలో లేని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో ఓటరు నమోదుపై ఓటు హక్కుపై గ్రామ ప్రజలకు బీఎల్ఓలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యన్‌టి ప్రకాష్‌రావు, ఆర్ఐ అజయ్, రెవిన్యూ సిబ్బంది, బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయబద్ధంగా బోనాల పండుగ

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



మండల పరిధిలోని లి ంగాల గ్రామంలో బోనాల పండుగను మామిడి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆదివారం మహిళలు భక్తిశ్రద్దలతో బోనాలను ఎత్తుకుని డిజె చప్పుళ్ల మధ్య గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి ముందుగా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బోనాలను ముత్యాలమ్మ ఆలయం వద్దకు చేరుకుని ముత్యాలమ్మ దేవతకు సమర్పించారు. బోనాల పండుగను పురస్కరించుకుని గ్రామంలో బంధుమిత్రుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది. ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులు వారి మొక్కుల్లో భాగంగా యాటలను, కోళ్లను బలిగా సమరి ్పంచారు. ముత్యాలమ్మకు నూతన వస్త్రాలను అలంకరింపజేసి పండుగను నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రణపంగ కనకమ్మ, సైదులు, వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు సమక్షంలో బిజేపీలో భారీ చేరికలు

వలిగొండ, ప్రభాతవార్త :

బిజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో భారీగా బీజేపీ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆదివారం మండలంలోని గుర్నత్‌పల్లి, వేములకొండ, ముద్దాపురంలో బిజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన సుమారు 50 మంది పార్టీలో చేరారు. అనంతరం గూడూరు మాట్లాడుతూ .. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వ రైతులకు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. భువనగిరిలో బిజేపీ గెలిస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి అభివృద్ధి పరుస్తామని అన్నారు. పార్టీ పిలుపు మేరకు మేరీ మాటీ మెరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి మట్టి సేకరించడం జరుగుతుందని అన్నారు. పార్టీలో చేరిన ముఖ్య



నాయకులు కొత్త రాంచర్ యాదవ్, శివకుమార్, మధు, సత్తయ్యగౌడ్, అంజయ్య, మల్లేశం, శ్రీకాంత్, నరేష్, సాయిలు, మహేష్, రవీందర్, నవీన్, ఉమేష్, మచ్చగిరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జక్క నర్సిరెడ్డి, పొలు నాగయ్య, అశోక్‌రెడ్డి, పట్నం కపిల్, మొగిలిపాక శ్రీను, మంద రాములు, సురేష్‌యాదవ్, ఆరూర్ రమేష్, కొండా మహేష్, పాల్గొన్నారు.




# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం అందుకున్న కోమటి మత్స్యగిరి

మోత్కూరు ప్రభాతవార్త:

నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్‌వీఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో పుడమి సాహితీ వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిలుములు బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మోత్కూరుకి చెందిన కోమటి మత్స్యగిరి తెలుగు పండితులు(లిటిల్ ఫ్లవర్ స్కూల్) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని ప్రముఖ కవులు శ్రీనాధుడు, భక్త రామదాసు, గిడిదాసు, గిడుగు రామూర్తి, ప్రముఖ కవయిత్రి మొల్ల వారసుల చేతులమీదుగా అందుకున్నారు. మత్స్యగిరి తెలుగు పండితులుగా ఛత్రపతి కలం పేరుతో వివిధ రచనలు చేస్తూ, తెలుగు భాషా అభివృద్ధికి పలు సాహితీ కార్యక్రామలు నిర్వహిస్తుండటం పట్ల పుడమి సాహితీ వేదిక సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం 2023కి ఎంపిక చేసినట్లు మత్స్యగిరి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనాధుడి వంశీయులు కావూరి శ్రీనివాస్ శర్మ, భక్త రామదాసు 10వ తరం వారసుడు కంచర్ల




శ్రీనివాసరావు, గిడుగు రామమూర్తి, 4వ తరం వారసుడు గిడుగు వెంకటేశ్వర శర్మ, మొల్ల 14వ తరం వారసుడు మున్నెపల్లి శివ శంకరయ్య చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసాపత్రం, శాలువాతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని కోమటి మత్స్యగిరి అందుకున్నారు.

# కురుమల కులదైవం బీరప్ప స్వామికి బోనాలు

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ పట్టణంలోని మల్లేపల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కులదైవం బీరప్ప స్వామికి మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల కలర్లతో బోనాలను ముస్తాబు చేసి సాయంత్రం నెత్తిన బోనం ఎత్తుకొని ఒగ్గు కళాకారుల డోలు వాయిద్యాలతో విన్యాసాలతో విన్యాసాలతో శివసత్తుల పూనకాల ఆటలతో ఊరేగింపుగా బయలుదేరి బోడ్రాయి ప్రదక్షిణ చేసి హృదయమమైన బీరప్ప స్వామికి బోనాలను సమర్పించారు కురుమల మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్న డాక్టర్ గాదరి కిశోర్ కుమార్

మోత్కూరు ప్రభాతవార్త:

తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ సోమవారం తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించునున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ.. ఉదయం 10 గంటలకు మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బీటీ రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేసి, 10:30 నిమిషాలకు మోత్కూర్ పట్టణంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని



ప్రారంభించి, 11 గంటలకు మోత్కూరు పట్టణంలో దోబీ ఘాట్ భవనం, మున్సిపాలిటీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి, మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామక ఉత్తర్వులు పంపిణీ చేసి, 12 గంటలకు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఆర్‌డబ్ల్యూఎస్ వాటర్ ట్యాంక్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కావున మండల, మున్సిపాలిటీలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్ని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని బండకోత్తపల్లి గ్రామంలో గంగాపురం లక్ష్మి ప్రమాదవశాత్తూ యాక్సిడెంట్‌లో మరణించారు. వారి కుటుంబానికి ఆలేరు మార్కెటన కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిస్తూ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్ గౌడ్, మండల నాయకులు సంగు సాయి యాదవ్, బూత్ అధ్యక్షులు గంగాపురం రామకృష్ణ, మూల శేఖర్, గ్రామ నాయకులు కావటి శేఖర్, సోమయ్య, మహేష్, శ్రీను, ఉదయ్, అశోక్, సోమన్న, నవీన్, రామచంద్రు, సాగర్, పరుశరాములు, సందీప్, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వీరారెడ్డిపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. సుమారు 50 మంది యువకులకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరినవారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నామని, ప్రతి ఒక్కరం సైనికుడు లాగా పనిచేసి బీర్ల ఐలయ్యని ఆలేరు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు రామాగోని వెంకటేష్, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం యాదవ్,



సైదాపురం ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, కచారం ఎంపీటీసీ రాంరెడ్డి, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వల్లేపు రమేష్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బరిగే నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షపతి, వీరారెడ్డిపల్లి 54 బూత్ అధ్యక్షులు వల్లేపు శ్రీనివాస్, గంధమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు, ఐలేష్, గ్రామ శాఖ అధ్యక్షులు, వీరారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, క్రాంతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకై పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ఆలేరు ఎమ్మెల్యే విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా మరోసారి గెలవాలని యాదగిరిగుట్ట పార్టీ ఆఫీసులో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, జాల సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తోట భరత్‌కుమార్, మంత్రాల సుమన్, మహేంద్ర యువసేన మాజీ అధ్యక్షుడు దేవనపల్లి మహేష్, నవీన్, ఉప్పలయ్, బేగంపేట మహేంద్ర యువసేన అధ్యక్షులు సింగిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెల తాడు అపహరణ

వలిగొండ, ప్రభాతవార్త :

మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడు అపహరణకు గురైన సంఘటన మండలంలోని వ ఆది వారం చోట ంచేసుకుంది. బాది తురాలు ఎర్రగొని లి ంగమణి తెలిపిన వివరాలు ప్రకారం .. ఇంటి నుండి పొలం వద్దరకు వెళుతుండగా సంగెం - పొద్దుటూరు రోడ్డులోని రైస్ మిల్



దాటిన తరువాత శిఫ్ట్ కారు ఆపి ఇద్దరు దిగి నా మెడపై పెద్ద కొడవలి పెట్టి నోరు మూసి 3.5తులాల పుస్తెలతాడు తీసుకుని కారులో పారిపోయారని తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును తెలుసుకుని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బాధితురాలు లింగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేపడతానని, దొంగలను అతి త్వరలో పట్టకోవడం జరుగుతుందని తెలిపారు.

# కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ పదవులు నియమించాలి

### - ఏకాభిప్రాయంతో నియమించుకుంటాం, పార్టీని పరిరక్షించుకుంటాం.

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నియమావళి ప్రకారం కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ పదవులు నియమించాలని, లేనిపక్షంలో గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ఏకాభిప్రాయంతో కమిటీలు ఏరా ్పటు చేసుకొని రాబోయే ఎన్నికలలో పార్టీ ఉనికిని, గౌరవాన్ని కాపాడుతామని హుజూర్‌నగర్ నియోజకవర్గ తె లుగుదేశం పార్టీ సమావేశంలో టిడిపి నేతలు తీర్మానం చేశారు. తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమా వేశం ఆదివారం నేరేడుచర్లలో నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన పలు అంశాలు, తీర్మానాలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాబోయే ఎన్నికలలో నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాలు, మండలపరిధిలో గల కార్యకర్తల అభీష్టం మేరకు అభ్యర్తిని ఎంపిక చేయాలని, కార ్యకర్తల అభిప్రాయం తెలుసుకోకుండా ఇటీవల నియామకం చేయబడిన పలు పార్టీ పదవుల పట్ల జాతీయ అధ ్యక్షునికి తెలపాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. తెలంగాణతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చం ద్రబాబునాయుడు దేశంలో ఏ పార్టీ నియమించని విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ పదవి, మరే ఇతర పదవులు గానీ, అన్ని మండలాల, గ్రామాల, టౌన్‌లకు సంబంధించిన కార్యకర్తల అభిప్రాయం తెలుసుకొని నియమించాలని పలుసార్లు మాజీ రా ష్ట్ర పార్టీ అధ్యక్షుడు బక్కని నర్సి ంహులు, ప్రస్తుత అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు రాష్ట్ర పార్టీలో పదవులు, వివిధ హోదాలలో గల నాయకులకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జాతీయ పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల,



రెండు మున్సిపాల్టీలకు చెందిన పార్టీ కార్యకర్తలు నేరుగా విన్నపాలు సమర్పించామని అయినప్పటికీ ప్రస్తుత అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాకు తెలియకుండా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌ను నియమించడమే గాకుండా పలు రకాల పార్టీ పదవులుగానిమాకు ప్రాధాన్యత ఇవ్వకపోగా మమ్మలను పార్టీ నుండి తొలగిస్తామంటూ పార్టీని ప్రాణప్రదంగా పని చేయుచున్న మేము ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం అమానుషమని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్వాయి రమేష్, ఇంజమూరి వెంకటయ ్య, పొనుగోటి జంగారావు, షేక్ అలీ, పాతకోటి లింగారెడ్డి, పోలగాని సురేష్, కొమరాజు అంజి, నేలపట్ల అంజయ్య, యరగాని సైదులు, చీకూరి గోవిందరావు, మంజునాథ శ్రీను, ఆవులపాటి శ్రీను, సత్యనారాయణచౌదరి, యలక వెంకటేశ్వర్లు, కందుల సురేష్‌చౌదరి, బొగ్గవరపు వీరభద్రయ్యాచారి, బొమ్మకంటి బ్రహ్మయ ్యముదిరాజ్, రాయిరాల లింగయ్య, గుర్రం నాగరాజు, జనార్ధన్‌చౌదరి, తిరుమలగిరి గోవిందు, తమ్మిశెట్టి చిన్నప్ప, షేక్ కాశింసాబ్,భరత్‌రాజ్, తిరుపతి, ప్రకాశ్, వెంకన్నయాదవ్, వీరస్వామి, వెంకట కృష్ణ, జి.రామారావు, పి.అర్జున్, ఎ.పుల్లయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం శ్రావణ మాసోత్సవాల కార ్యక్రమాలలో భాగంగా శ్రావణ మహాసంకష ్ట హరచతుర్థి సందర్భంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర ్చనలు, అభిషేకములు, హోమములు, హారతులు, విశేషపూజలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. గణపతి స్వామివారికి ప్రీతిపాత్రమైన సంకష్టహర చతుర్థి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలోగల దేవాలయాలలో, పరిశ్రమలలోని కాలనీలలో గల దేవాలయాలలో, సువర్ణసిమెంట్ ఆవరణలో గల గణపతి స్వామివారి ఆలయంలో శ్రావణ మహా సంకష్ట హరచతుర్థి అర ్చనలు, అభిషేకములు శాస్రోక్తంగా వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, బానుకిరణ్‌శర ్మ, సురేందర్‌శర్మ, ప్రసాదాచారు ్యలు, మోప ానకృష్ణమా చార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

అంగన్‌వాడి ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు తెలిపారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనంగా రూ.26వేలు అందించాలని, పెన్షన్ సౌకర్యంతోపాటు ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని, పదవీ విరమణ బెనిఫిట్స్‌కింద ఉపాధ్యాయులకు రూ.10లక్షలు, సహాయకులకు రూ.5లక్షలు అందించాలని,వారి వేతనంలో సగభాగం పెన్షన్ కింద చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు దాటిన తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్ ్స అందించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు అందించాలని తదితర డిమాండ్లపై అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం సానుభూతితో సమస్యలు పరిష ్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



## భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 5వ వార్డు ఎన్‌టిఆర్‌నగర్‌లో ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ఘనంగా బోనాల పండుగను జరుపుకునా ్నరు. ఈ సందర్భంగా శివసత్తులు, మహిళలు బోనాలతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించి ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అలక సరిత సైదిరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గంటా జ్యోతి, నాయకులు గంటసైదులు, మారయ్య, వెంకన్న, పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా తెలంగాణ

### దైవ చింతనతో మానసిక ప్రశాంతత.. ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం నిలయమని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో ముత్యాలమ్మ, అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉమ ్మడి రాష్ట్రంలో తెలంగాణ గుడులను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా నిర్మించే ప్రతి దేవాలయానికి ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందన్నారు.



మతాలకు అతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడంఅనేది తెలంగాణ మినహా మరెక ్కడ లేదన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిసు ్తందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధా ్యత్మిక చింతనను కలిగి ఉండాలన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార ్యక్రమంలో సర ్పంచ్ అనె ్నం శిరీష కొండారెడ్డి, ఎంపిటిసి గోపిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమల నివారణ మందు పిచికారీ

నూతనకల్ 03 ప్రభాతవార్త



వానకాల సమయంలో దోమలు తీవ్రతను గమనించిన మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల తీవ్రతతో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయని తాము నివసిస్తున్న పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ లేకుండా ఉంచి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి: బీర్ల ఐలయ్య

ఆలేరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

యువత ఉపాది మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం రోజున స్థానిక ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ సిద్ధివినాయక ఎంటర్‌ప్రైజెస్ యజమాని చిన్న యాదగిరి, అజయ్ పాషులో ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం చిన్నం యాదగిరి మాట్లాడుతూ మావద్ద అతి తక్కువ ధరలో నాణ్యమైన నూతన గృహం ఏర్పాటు కోసం అన్ని రకముల పరికరాలు దొరుకునని చెప్పారు. కావున ఆలేరు పట్టణ ప్రజలు అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్,



వట్టిపల్లి సిద్దిరాజు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగిడి శ్రీశైలం, రవి, వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు వెంపటి విద్యార్థుల ఎంపిక

తుంగతుర్తి 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు హకీంపేటలోని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరు వెంకటనర్సమ్మ తెలిపారు. 4వ తరగతికి ఆరుగురు విద్యార్థులు, 5వ తరగతికి ఏడుగురు విద్యార్థులు మొత్తం 13 మంది విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ (క్రీడా పాఠశాల) ఫలితాలలో సీటు సాధించడం జరిగిందన్నారు. గత సంవత్సరం ఇద్దరు విద్యార్థులు, ఈ విద్యా సంవత్సరం 13 మంది విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. తమ పాఠశాల కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. క్రీడా పాఠశాలకు తమ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల అధ్యాపక సిబ్బంది శ్రీనివాస్, ఎల్లయ్య, జ్యోతి,



రవిందర్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, రమాదేవి, మంజుల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికులకు కొండంత అండగా గాదరి కిషోర్‌కుమార్

తుంగతుర్తి 03 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ కార్మిక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ కార్మికులకు కొండంత అండగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ నిలుస్తున్నారని బిఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడ్‌వర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గోరంట్ల ఉప్పమ్మ అనే భవన నిర్మాణ కార్మికురాలు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి 3 లక్షల రూపాయలను అతి త్వరలో ఎమ్మెల్యే సహకారంతో కుటుంబ సభ్యులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణ గురైన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత శాసన సభ్యుడికి దక్కిందన్నారు. నియోజకవర్గ కార్మిక సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ కెవి గ్రామ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన గ్రామ కార్మిక విభాగం



అధ్యక్షునిగా గుడిపాటి సైదులు, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల వెంకన్న, కార్యదర్శిగా పాక వెంకన్న ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపిటిసి మట్టపల్లి కవిత, ఉప సర్పంచ్ పరమేష్, గ్రామశాఖ అధ్యక్షులు రాములు, యాకుబ్, బిఆర్ఎస్‌కెవి మండల ఉపాధ్యక్షులు సోమేష్, మహేష్, వీరన్న, కుమార్, జలేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం

శాలిగౌరారం 03 ప్రభాతవార్త

విద్యా రంగంలో బోధనా రంగంలో విశిష్ట సేవలందించిన వారికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని పుడమి సాహితీ వేదిక (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) వారు ప్రతి సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేస్తారు. ఆదివారం రోజు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌వికెర్ గార్డెన్‌లో 2023 సంవత్సరానికి గాను పలువురు ఉపాధ్యాయులకు పురస్కారాలను అందజేశారు. దీనిలో భాగంగా నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నల్లగొండ రమేష్ పుడమి సాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ




పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నల్లగొండ రమేష్ అన్నారు. ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు హాజరయ్యారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

తుంగతుర్తి 03 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మండలస్థాయి ఎస్‌జిఎఫ్ఐ (పాఠశాలల) క్రీడా పోటీలు గత రెండు రోజుల నుండి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. క్రీడలలో గెలుపోటములు సహజమని దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో బాలురు మరియు బాలికలు జూనియర్ మరియు సీనియర్ విభాగంలో జరిగిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల చైర్మెన్‌గా ఎంఈఓ బోయిని లింగయ్య, క్రీడల కన్వీనర్‌గా పిడి యాకయ్య, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డితో పాటు పిఈటిలు యాకయ్య, సుభాషిని, రియాజ్, మహేందర్, శ్రీను, మహేష్, అనిత, ప్రవలిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

శాలిగౌరారం 03 ప్రభాతవార్త



మండలంలోని పావురాలగూడెంకు చెందిన కదారి సందీప్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఐకాన్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి తక్షణ సాయం రూ.50 వేలను ఆర్థికసాయం అందజేసి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ టౌన్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేష్, శాలిగౌరారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమరయ్య, ఆకారం సర్పంచ్ సమరంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, పిచ్చయ్య, బాలొశెట్టిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఉపేందర్‌గౌడ్, చంటి తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తి




# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాగారం 03 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి స్టేజీ సమీపంలో ఇటీవల కారు పల్సర్ బైక్ ఢీకొన్న సంఘటనలో గాయపడిన ఈటూరు గ్రామానికి చెందిన ఉప్పల శివ(21) హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుకొని ప్రయోజకుడు అవుతాడు అనుకున్న కొడుకు యాక్సిడెంట్‌కు గురై గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వారి రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.

# పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

తిరుమలగిరి 03 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఏబిసిడి



వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న మాదిగల ఏకైక లక్ష్యమైన ఏబిసిడి వర్గీకరణపై బిజెపి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఇప్పటికైన సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. వచ్చే పార్లమెంట్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. ఈ నెల 19న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

# సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

నాగారం 03 ప్రభాతవార్త

నాగారం మండలం ఫణిగిరి గ్రామ సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముగ్గురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒకరు ప్రభుత్వ ఉద్యోగిగా మరో ఇద్దరు ప్రైవేట్



పాఠశాలలో విద్యను బోధిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి రత్నాకర్ మరియు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో చిలుకూరి యాకోబు, చిలుకూరి శ్రీలత, చిలుకూరి లావణ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజర్, మాణిక్యం, భాస్కర్, జయరాజు, కిరణ్, మల్ల ప్రకాష్, కలమ్మ, మరియమ్మ, ధనమ్మ, యాదమ్మ, వసంత, మంజుల, స్వరూప, కవిత, కరుణ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ పండుగ

మోతె, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు విభాలపురం, నాగయ్యగూడెం, తదితర గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ పండుగను సాంప్రదాయసిద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బంధువులు, మిత్రులు రావడంతో గ్రామాల్లోని వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావుకు ఘనస్వాగతం

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కోసం అనునిత్యం పోరాడుతూనే ఉంటానని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు అన్నారు. ఈనెల 27న ఖమ్మంలో రైతు గోస.. బీజేపి భరోసా సభలో హుజురా బాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో తెలంగాణ మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు భారతీయ జనతా పార్టీలో చేరి మొదటిసారిగా సిర్పూర్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మాలీ సంఘం నాయకులు ఆయనకు స్థానిక చెక్‌పోస్టు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాలలు, శాలువాతో సన్మానించాకె, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలేల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు మాట్లాడుతూ మాలీ సంఘం నాయకులు, మాలీ కులస్థులను ఏకం చేస్తూ మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కోసం



అనునిత్యం పోరాడుతూనే ఉంటానని, ఎస్టీ హోదా కేంద్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీజేపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన మాలీకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఇటీవల చేరికల చైర్మన్ , హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ ఆధ్వ ర్యంలో అమిత్ షా సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన ఆరెకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని బీజేపి పార్టీ కార్యాలయం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీజేపి పార్టీలో చేరిన ఆరెకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావుకి స్వాగతం పలికి రానున్న రోజుల్లో నాయకులను , కార్యకర్తలను భారీ ఎత్తున పార్టీలో చేర్చి పార్టీ బలోపేతానికి



కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు ముత్తు అశోక్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా, కాగజ్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి మందాడే సుధాకర్, మాలీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మెను జయప్రదంచేయండి

**...ఏఐటియుసి**

*దేవరకొండ,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*


అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం దేవరకొండలోని పల్లా పర్వతరెడ్డి భవన్‌లో అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశం జరిగింది. సమావేశానికి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామిలు హాజరై మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభించి 70సంవత్సరాలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలోని సమస్యలు పరిష్కారం చేయడంలేదని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి హామీలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు,హెల్త్‌కార్డులు ఇవ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కార్మికసంఘాల ఆధ్వర్యంలో సమ్మెలోకి వెళుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో




అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుమతమ్మ,జిల్లా అధ్యక్షు రాలు వనం రాధిక,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ శాంతకుమారి, ఏఐటియుసి మండల కార్యదర్శి అలమోని మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు శోభ, సుజిత, అనురాధ, నిర్మల, యాదమ్మ, స్వరాజ్యం,రామ సరిత,పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన నేతాజీ యువజన సంఘం పాలకవర్గం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని నేతాజీ యువజన సంఘం అధ్యక్షునిగా దేప శ్యామ్ సుందర్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా ముదిగొండ మహేష్, రాచర్ల ఈశ్వర్, ఎండబెట్ల మహేష్, డి.రాజు, ఎల్లంకి దిలీప్‌చారి, కంచర్ల మధుసూదన్, కలగోని వెంకటేశం, ఈద్దుల నరేష్, బాతరాజు శివరామకృష్ణలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ సర్పంచు పబ్బు రాజుగౌడ్ యువజన సంఘానికి జిమ్ సెట్‌ను విరాళంగా మంజూరు చేసి అందజేయగా, వారి కుమారులు పబ్బు క్షీరాజ్ సాయి, పబ్బు అనురాగ్‌గౌడ్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు, సీనియర్ సభ్యులు, కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురౌతున్న ప్రభుత్వ కుంటను రక్షించాలి : అతహార్

*బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని ప్రభుత్వ భూమిని అక్రమణదారుల నుంచి రక్షించాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొండమడుగులోని సర్వే నెం. 278లో సుమారు 7 ఎకరాల్లో ఉన్న సవుట కుంటలో ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టి పోసి పూడ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా పక్కన ఉన్న వారి వెంచర్‌లో సుమారు 9 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసి ప్లాట్లు చేశారని ఆరోపించారు. ఈ భూఆక్రమణలో అధికార పార్టీకి సంబంధించిన ఓ ప్రజా ప్రతినిధి ఉండటం బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించకుంటే గ్రామస్తులతో కలిసి భారీ ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.




## సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం

**- ఎమ్మెల్యే నోముల భగత్**

*హాలియా, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*



సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అదివారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీకి చెందిన కిన్నెర లక్ష్మమ్మ కుమారుడు కిన్నెర వేదవ్ అనారోగ్యం కారణంతో అసుపత్రిలో చికిత్స చేయించుకొని సీఎం అర్ఎఫ్ కోసం ఎమ్మెల్యే నోముల భగత్ క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. అదివారం అయనకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్షా 50 వేల సీఎంఅర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా బోనాలు

*అనంతగిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



మండల ంలోని వాయిలసింగారంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించి ముత్యాలమ్మ గుడికి చేరుకుని బోనాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు మంచిగా ప ండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. బోనాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఇళ్ల ముందు అలికి ముగ్గులు వేసి వాకిళ్లను ఆకర్షణీయంగా అలంకరించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

*వేములవాడ ప్రభాతవార్త:*

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో బారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూ లైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి వారిని దర్శించుకుని కొడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# యాదాద్రీశుని కోవెలలో హిరో విజయ్ దేవరకొండ

**- విజయ్ దేవరకొండకు స్వాగతం పలికిన ఆలయ ఈవో గీతారెడ్డి, ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి**



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సినీ హీరో విజయ్‌దేవరకొండ, తమ్ము ఆనంద్ దేవరకొండ, తల్లిదండ్రులు, డైరెక్టర్, ఇద్దరు ప్రొడ్యూసర్లు, కెమెరామెన్‌తో సహా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు వారిని సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో గీతారెడ్డి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం విజయ్ దేవరకొండ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మా కుటుంబానికి చాలా సంతోషమైన సంవత్సరం స్వామివారికి కృతజ్ఞతలు తెలుపుకొని మొక్కుకోవడానికి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి గుడికి రావడం జరిగిందన్నారు. నేను గతంలో 10, 12 సంవత్సరాల ముందు ఈ ఆలయానికి రావడం జరిగిందని, కానీ యాదాద్రిని తెలంగాణ గవర్నమెంట్ డెవలప్ చేసిన తర్వాత ఇదే మొదటిసారి ఇంత అందమైన గుడి ఇంత పవర్ఫుల్ ఆలయంలో కూర్చుంటే చాలా ప్రశాంతంగా, చాలా సంతోషంగా అనిపించింది అని కొనియాడుతూ, ఇంత అందంగా పుణ్యం మనం చేసినందుకు తెలంగాణ గవర్నమెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యాదాద్రి ఆలయ సిబ్బంది కూడా చాలా బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారంటూ కృతజ్ఞతలు తెలిపారు. మాకు మా కుటుంబ సభ్యులకు, మైత్రి మూవీ మేకర్స్ కూడా చాలా సంతోషమైన సంవత్సరం అని తెలిపారు, వారికి నేషనల్ అవార్డు రావడం జరిగిందని, రెండు సినిమాలకి ఖుషి ఇంత పెద్ద సక్సెస్ ప్రజలు అందించారని, కావున మేమందరం వచ్చి స్వామివారిని దర్శించుకుని, అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇంత ప్రేమగా మా సినిమాలు ఆదరిస్తూ సక్సెస్‌ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రమాదకరంగా వెలిమినేడు - పిట్టంపల్లి రోడ్డు




- మరమ్మత్తులకు నోచని తారు రోడ్డు
- గుంతల్లో నీటితో చెరువులను తలపిస్తున్న రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి నుండి పిట్టంపల్లికి వెళ్లే రోడ్డు తారు కొట్టుకుపోయి గుంతలమయంగా మారి వాహనదారులకు నిత్య సంకటంగా మారింది. జాతీయ రహదారి పక్కనే పిట్టంపల్లి క్రాస్‌రోడ్డు నుండి కిలోమీటర్‌కు పైగా పూర్తిగా ధ్వంసమై వాహనాల రాకపోకలు కొనసాగించలేని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో వేబ్రిడ్జితో పాటు పలు పరిశ్రమలకు చెందిన వందల సంఖ్యలో భారీ వాహనాలు నిత్యం అధిక లోడుతో రాకపోకలు కొనసాగిస్తుంటాయి. దీంతో బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని, గుంతలు పడి మరీ అధా ్వన్నంగా తయారైంది. ఈ రోడ్డు గుంతలు పడి, సైడ్ బర్ ్మ సరిగా లేకపోవడంతో ఎదురుగా మరో వాహనం వస్తే కిందకు దిగే పరిస్థితి లేకపోవడంతో ద్విచక్రవాహనదారులు గాయాలపాలవుతున్నారు. పలు పరిశ్రమలకు ట్రాక్టర్, ట్రిప్పర్లతో మట్టి, బొగ్గు తరలిస్తున్న సమయంలో ఆ వాహనాల నుండి రోడ్డుపైన పడిపోవడంతో కుప్పలుగా పేరుకుపోతుంది. దీంతో పెద్ద వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము రేగుతుంది. ది ్వచక్రవాహనదారులు, పాదచారుల కళ్లల్లో దుమ్ము, ధూళి చేరడంతో తీవ్ర అవస్థలు పడడమే కాకుండా అనారోగ్యం బారిన పడుతున్నారు. గతుకుల రోడ్డు కారణంగా వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. దీనికి తోడు వర్షాలు కురుస్తుండడంతో రోడ్డు చిత్తడిగా మారడంతో పాటు ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీళ్లు నిలిచి చెరువులను తలపిస్తూ వాహనదారులకు అసౌకర్యంగా ఉంటుంది. పగలు ప్రయాణించడమే కష్టతరంగా ఉన్న ఈ రోడ్డులో రాత్రివేళలోల ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం ఆదమరచి ప్రయాణించినా ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. ప్రధాన రోడ్డు దుస్థితతి ఇలా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే జాతీయ రహదారి పక్కనే పిట్టంపల్లికి వెళ్లే క్రాస్‌రోడ్డు వద్ద పలు ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ మహిళా రైతుగా నారెడ్డి తారాదేవి

**-శాస్త్రవేత్తలచే అవార్డు, నగదు అందుకున్న లక్ష్మక్క పల్లివాసి..**

**రాజాపేట ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో యూనివర్సిటి 9వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం యాదాద్రి భువనగిరిజిల్లా రాజాపేట మండలం, లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన నారెడ్డి తారాదేవిని యూనివర్సిటీ స్థాయిలో రాష్ట్ర స్థాయి ఉత్తమ మహిళ రైతుగా ప్రకటించి అవార్డును అందజేశారు. రూ.10వేలు నగదును కూడా మహుమతిగా అందజేశారు. రాష్ట్రస్థాయి ఉత్తమ రైతును ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏరువాక శాస్త్రవేత్తలు మధుశేఖర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. యూనివర్సిటీ పరిధిలో ఉత్తమ మహిళా రైతుగా ఎంపికైన తారాదేవిని రాజాపేట మండల వ్యవసాయ అధికారిని మాధవి, ఇతర ఏఈవోలు,



ఎంపీడీవో జాన ప్రకాశరావు, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రాజాపేట మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, ఎంపిఓ దినకర్ తదితరులు అభినందిచారు.

## తెలంగాణ సంప్రదాయానికి

# ప్రతీక బోనాలు

**బోనమెత్తిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి**



బోనాల పండుగలో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** పట్టణంలోని తాళ్లగడ్డలో ఆదివారం ఇంద్రవెల్లి ముత్యాలమ్మతల్లి బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి తొలి బోనాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ఎత్తారు. ఈ సందర్బంగా పూజల్లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాలు అని, ఇంద్రవెల్లి ముతా ్యలమ్మ అమ్మవారి ఆశీస్సు లు ప్రతి ఒక్కరికీ ఉండాలన్నారు. తాళ్లగడ్డ బంగారు గడ్డ అయిందన్నారు. అభివృద్ధిలో సూర్యాపేట దూసుకుపోతుందన్నారు. గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచులుగా భావించి పూజించే విశిష్టమైన స ంప్రదాయం తెలంగాణకు సొంతమన్నారు. బోనాల సమయంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారన్నారు. ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి పాడి పంటలతో తులతూగేలా ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు బోనాలను ఎత్తుకుని ప్రదర్శనతో ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగోని వెంకటనారాయణ, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, శబరి, దుర్గయ్య, వెంకన్న, శ్రీనివాస్, నాగయ్య, బాలసైదులు, యాదగిరి, శ్రీనివాస్, సత్యనారాయణ, వేణు, రాంబాబు, ఆనంద్, గోవర్ధన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తాం - కలెక్టర్ అర్‌వి కర్ణన్



చెంచువానితండాలో పర్యటిస్తున్న కలెక్టర్ అర్‌వి కర్ణన్

**తిరుమలగిరి సాగర్, ప్రభాతవార్త :** అర్హులైన నిరుపేద చెంచులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ అర్‌వీ కర్ణన్ తెలిపారు. అదివారం తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెంచువానితండాలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తండాలో నివసించే చెంచులకు అర్హులైన 36 మందికి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.అదేవిధంగా పోడు భూములకు పట్టాలు రానివారు అర్హులైన వారు ఉంటే రీవెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ అదేశించారు. ఇళ్ల పట్టాలు పొందే వారితో పాటు తండా వాసులు గృహాలు నిర్మించుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. తండాలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేసి వాడకంలోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులను అయన తెలిపారు. తండాలోని వృద్దులు, వితంతువులకు పెన్షన్ మంజూరుకు ఎంపీడీవో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంగవై కల్యం గల అబ్బాయికి సదరన్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరారు. తల్లి లేని చిన్నారికి ఉన్నత చదువులు చదువుకుంటున్న విద్యార్థినికి అర్థిక సహాయం అందజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.